


# శ్రీచక్ర



సంపుటి 7 | సంచిక 230 | కర్నూలు | గురువారం, 4 జనవరి 2024 SREECHAKRA TELUGU DAILY పేజీలు 10 | వెల రూ. 5,00

Published from Kurnool | Vijayawada | Ananthapuramu | Kadapa | Chittoor | Nellore | Prakasham | East Godavari | West Godavari | Hyderabad

# రాష్ట్రానికి జగన్ అక్కర్లేదు





- రూ.12 లక్షల కోట్లు అప్పులు చేసిన జగన్ ప్రభుత్వం
- వైసీపీ పాలనలో రాష్ట్రాన్ని అప్పులమయం చేశారు
- అభివృద్ధి మాత్రం పూర్తిగా కుంటుపడింది
- టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు

**అమరావతి, జనవరి3(శ్రీచక్ర):**

గాడితప్పిన రాష్ట్రాన్ని దారిలో పెట్టాల్సిన బాధ్యత మనందరిపైన ఉందని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అన్నారు. బుధవారం మంగళగిరిలోని ఎన్టీఆర్ భవన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ద్వారకానాథరెడ్డి, సిట్టింగ్ ఎమ్మెల్సీ సి.రామచంద్రయ్య, మాజీ మంత్రి దాడి వీరభద్రరావుతో పాటు వివిధ జిల్లాలకు

(మిగతా 2వ పేజీలో..)

# అన్న జగన్‌కు ఆహ్వానం

- కుమారుడి పెళ్లి పత్రికి అందచేసిన షర్మిల
- షర్మిల రాకతో తాడేపల్లి వద్ద బందోబస్తు
- గన్నవరంలో స్వాగతించిన ఆళ్ల రామకృష్ణారెడ్డి

2



## చంద్రబాబు సమక్షంలో టీడీపీలో చేరిన వైసీపీ నేతలు

**అమరావతి,జనవరి3(శ్రీచక్ర):**



చంద్రబాబు సమక్షంలో వివిధ జిల్లాల నుంచి వచ్చిన వైసీపీ నేతలు, కార్యకర్తలు టీడీపీలో చేరారు. వారికి పార్టీ అధినేత చంద్రబాబు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. విశాఖ, కడప, అనంతపురం, చీరాల, బాపట్ల, పార్వతీపురం నియోజకవర్గాల నుంచి వచ్చిన వైసీపీ నేతలు తెలుగుదేశంలో చేరారు. చంద్రబాబు సమక్షంలో విజయసాయిరెడ్డి బావమరిది ద్వారకానాథ్ రెడ్డి టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. వైసీపీ సీనియర్ నేత దాడి వీరభద్రరావు కూడా టీడీపీలో చేరారు. వైసీపీ సిట్టింగ్ ఎమ్మెల్సీ సి.రామచంద్రయ్య, బాపట్ల వైసీపీ జెడ్పీటీసీ వేణుగోపాల్ రెడ్డి టీడీపీ కండువా కప్పుకున్నారు. టీడీపీలో చేరిన సందర్భంగా వైసీపీ సిట్టింగ్ ఎమ్మెల్సీ సి.రామచంద్రయ్య కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రం మళ్లీ కోలుకోలేని విధంగా ఏపీని జగన్ అప్పులపాలు చేశారని ఎమ్మెల్సీ రామచంద్రయ్య ఆరోపించారు. ప్రజల చర్మం వలిచి పన్నులు కట్టిస్తే తప్ప జగన్ చేసిన అప్పులు తీరవన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై జగన్‌కు చెప్పినా వినే పరిస్థితి లేదన్నారు. నాలాగే వైసీపీలో ఎంతో మంది ఉన్నారు.. సమయానుకూలంగా బయటకు వస్తారన్నారు. తెలుగుదేశంలో చేరేందుకే చంద్రబాబుని కలిశానని.. పదవుల కంటే సమాజమే ముఖ్యమని తెలుగుదేశం పార్టీలో చేరాలని నిర్ణయించానన్నారు.

## సమ్మె ముగిసింది.. రోడ్డెక్కిన ట్రక్కులు

**న్యూఢిల్లీ, జనవరి 3(శ్రీచక్ర):**

హిట్ అండ్ రన్ కేసుల్లో ప్రతిపాదిత కఠిన చట్టాలను నిరసిస్తూ లారీలు, ట్రక్కుల డ్రైవర్లు చేపట్టిన సమ్మె మంగళవారం దేశవ్యాప్త గందరగోళానికి, అత్యవసర సేవల్లో తీవ్ర అంతరాయానికి దారి తీసింది. ఆయిల్ ట్యాంకర్ల డ్రైవర్లు కూడా సమ్మెలో పాల్గొన డంతో పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ కొరత ఏర్పడింది. సమ్మె రోజుల పాటు కొనసాగుతుందన్న వార్తల నేపథ్యంలో దేశమంతటా వాహనదారులంతా పెట్రోల్ బంకులకు పోటెత్తారు. దాంతో ఎక్కడ చూసినా బంకుల ముందు భారీ క్యూ లైన్లే దర్శనమిచ్చాయి. ఇది నగరాలు, పట్టణాల్లో భారీ ట్రాఫిక్ జామ్‌లకు దారితీసింది. అత్యధిక బంకుల్లో చూస్తుండగానే నిల్వలు అడుగంటి నో స్టాక్ బోర్డులు దర్శనమిచ్చాయి. వంట గ్యాస్ సిలిండర్లతో పాటు కాయగూరలు, ఇతర నిత్యావసరాల సరఫరా కూడా నిలిచిపోయి జనం తీవ్ర ఇక్కట్ల పాలయ్యారు. కేంద్రంతో ఆలిండియా మోటార్ ట్రాన్స్‌పోర్ట్ అసోసియేషన్ (ఏఐఎంటీ సీ) జరిపిన చర్చలు ఎట్టకేలకు మంగళవారం రాత్రికి ఫలించాయి. కొత్త చట్టాన్ని ఇప్పటికిప్పుడే అమలు చేయడం లేదని కేంద్రం తరఫున హోం శాఖ కార్యదర్శి అజయ్ భల్లా వారికి హామీ ఇచ్చారు. దానిపై ఏఐఎంటీసీతో లోతుగా చర్చించాకే నిర్ణయం తీసుకునేలా అంగీ కారం కుదిరిన్నట్టు సంఘం చైర్మన్ మల్కి త్‌సింగ్ బల్ తెలిపారు. దాంతో సమ్మె విరమిస్తున్న ట్టు సంఘం ప్రకటించింది.



## గృహలక్ష్మి పథకం రద్దు

**హదరాబాద్, జనవరి 3(శ్రీచక్ర):**




బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకువచ్చిన గృహలక్ష్మి పథకాన్ని ఉపసంహకరిస్తూ ప్రస్తుత ప్రభుత్వం జివో జారీ చేసింది. గృహలక్ష్మి పథకం కింద నాలుగు లక్షల ఇళ్లకు మూడు లక్షల ఆర్థిక సహాయం(100 శాతం సబ్సిడితో) అందజేసేందుకు గత ప్రభుత్వం నిర్దేశిరచింది. ఇందుకు సంబంధించి 2,12,095 మంది లబ్దిదారులకు శాం క్షన్ ఆర్డర్లను ఆయా జిల్లా కలెక్టర్లు మంజూరు చేశారు. కాగా, కాంగ్రెస్ ప్రభుత్వం అభయహస్తం పేరిట ఆరు గ్యారంటీలలో ఇందిరమ్మ ఇళ్ల పేరిట జాగా వున్న పేదలకు రూ.5 లక్షల ఆర్థిక సాయం, ఇళ్లు లేనివారికి స్థలంతో పాటు ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చేందుకు నిర్ణయించింది. ఈ క్రమంలో గతంలో వున్న గృహలక్ష్మి పథకాన్ని ఉపంసహరి స్తూ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఆయా శాఖలకు ఆదేశాలిచ్చింది.

## అంతర్జాతీయంగా చమురు ధరలు తగ్గుతున్నాయి

- లీటర్‌కు రూ.6 మేర తగ్గే అవకాశం ఉంది
- కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్‌సింగ్ పురీ

**న్యూఢిల్లీ,జనవరి3(శ్రీచక్ర):**

చమురు ధరల తగ్గిస్తారంటూ జరుగుతున్న ప్రచారంపై కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్‌సింగ్ పురీ స్పష్టత నిచ్చారు. సార్వత్రిక ఎన్నికల ముందు చమురు ధరలను కేంద్రం తగ్గిస్తుందంటూ వస్తున్న ప్రచారాన్ని ఆయన ఖండించారు. చమురు ధరల తగ్గింపుపై జరుగుతున్న ప్రచారం పూర్తిగా ఊహాజనితమన్నారు. చమురు ధరల తగ్గింపుపై ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలతో ఎలాంటి చర్చలూ జరగలేదని మంత్రి స్పష్టత నిచ్చారు. ఓ వైపు అంతర్జాతీయంగా చమురు ధరలు తగ్గుతున్నాయి, మరో వైపు సార్వత్రిక ఎన్నికలు దగ్గర పడుతుండడంతో కేంద్రం పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గిస్తుందంటూ వార్తలు వచ్చాయని మంత్రి హర్దీప్ సింగ్ తెలిపారు. లీటర్‌కు రూ.6 మేర తగ్గే అవకాశం ఉందని ప్రచారం జరిగిందని మంత్రి హర్దీప్ సింగ్ తెలిపారు. ఒకప్పటితో పోలిస్తే చమురు ధరలు గరిష్ఠాల నుంచి భారీగా తగ్గుముఖం పట్టిన నేపథ్యంలో ఆ మేర వినియోగదారులకు ప్రయోజనాన్ని బదిలీ చేయాలని ప్రభుత్వం యోచిస్తోందంటూ వార్తలు వచ్చాయన్నారు. అయితే అలాంటిదేమీ లేదంటూ ఖండించారు. అంతర్జాతీయంగా చమురు ధరలు ఒడుదొడుకుల కారణంగా అటు అభివృద్ధి చెందిన, పొరుగు దేశాల్లో సైతం ధరలు అమాంతం పెరిగాయని మంత్రి హర్దీప్ సింగ్ పురీ అన్నారు. భారత్‌లో మాత్రం ధరలు స్థిరంగా ఉన్నాయని ఆయన గుర్తు చేశారు. దక్షిణాసియా దేశాల్లో పెట్రోల్, డీజిల్ ధరలు 40-80 శాతం మేర పెరిగాయని మంత్రి హర్దీప్ సింగ్ అన్నారు. పశ్చిమ దేశాల్లోనూ ధరలు పెరిగాయని చెప్పారు. అదే సమయంలో భారత్‌లో 2021 నవంబర్, 2022 మే నెలలో రెండు సార్లు చమురు ధరలు తగ్గాయని మంత్రి గుర్తు చేశారు. భారత్ ప్రస్తుతం ప్రపంచంలోనే మూడో అతిపెద్ద చమురు, ఎల్పీజీ దిగుమతిదారుగా ఉందని మంత్రి పురీ చెప్పారు. రిఫైనరీ, ఆటోమొబైల్, ఎల్ఎన్‌జీ దిగుమతిలో మార్కెట్ పరంగా నాలుగో స్థానంలో ఉందన్నారు.ప్రపంచ మార్కెట్‌లో ఎప్పడికప్పుడు చమురు ధరలు తీవ్రమైన ఒడుదొడుకులు ఎదుర్కొంటున్నాయని మంత్రి హర్దీప్ సింగ్ పేర్కొన్నారు. అలాంటి స్థితిలో ఏ ప్రభుత్వానికి అయినా చమురు ధరలు తగ్గించడం కష్టంతో కూడుకున్న వ్యవహారమని మంత్రి తెలిపారు. అయితే ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలతో చమురు ధరల తగ్గింపుపై ఎలాంటి సంప్రదింపులూ జరగలేదని చెప్పారు. ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు లాభాలు ప్రకటించినప్పటికీ.. చమురు ధరలు గరిష్ఠంగా ఉన్న సమయంలో రిఫైనరీలు భారీ నష్టాలు చవిచూశాయన్న అంశాన్ని మంత్రి హర్దీప్ సింగ్ పురీ గుర్తుచేశారు.




## మరింతగా పెరిగిన చలి.. ఆ రాష్ట్రాల్లో పరిస్థితి ఇదే!

**న్యూఢిల్లీ, జనవరి 3(శ్రీచక్ర):**

ఉత్తరాది రాష్ట్రాల్లో చలి మరింతగా పెరిగింది. దట్టమైన పొగమం చు కూడా కమ్ముకుంటోంది. జమ్మూ కాశ్మీర్ నుండి బీహార్, పంజాబ్ వరకు, హర్యానా నుండి తూ ర్పు ఉత్తరప్రదేశ్ వరకు చలి తీవ్రత మరింతగా పెరిగింది. హిమాచల్‌లోని కుకుమ్‌సేరిలో ఉష్ణోగ్రత లు మైనస్ 7.5 డిగ్రీల సెల్సియస్‌కు పడిపోయాయి. పహల్గామ్‌లో మైనస్ 6.2 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. పర్వతప్రాంతాల్లో కురుస్తున్న హిమపాతం కారణంగా, దేశ రాజధాని, దాని పరిసర ప్రాంతాలలో మంగళవారం రోజంతా చలిగాలులు కొనసాగాయి. ఢిల్లీలో కనిష్ట ఉష్ణోగ్రత 8.3 డిగ్రీల సెల్సియస్‌కు పడిపోయింది. ఇది సాధారణం కంటే ఒక డిగ్రీ ఎక్కువ. ఉత్తర భారతదేశంలో పొగమం చు ట్రాఫిక్‌కు ఇబ్బందికరంగా మారింది. జనవరి 5 నుంచి 11వ తేదీ వరకూ రాత్రి ఉష్ణోగ్రతలు మరింతగా తగ్గే అవకాశం ఉందని భారత వాతావరణ విభాగం డైరెక్టర్ జనరల్ (ఐఎండీ) డాక్టర్ మృత్యుంజయ్ మహపాత్ర తెలిపారు. దీని ప్రభావంతో మధ్య భారతదేశంలో చలిగాలుల పరిస్థితి తీవ్రంగా మారవచ్చు. మధ్యప్రదేశ్, మహారాష్ట్రలోని ఉత్తర భాగం, ఉత్తరప్రదేశ్‌లోని దక్షిణ భాగంలో పగటి ఉష్ణోగ్రతలు కూడా దిగజారే అవకాశాలున్నాయి. ఎత్తయిన పర్వత శిఖరాలపై మంచు కురుస్తుండటంతో కాశ్మీర్ లోయ తీవ్రమైన చలిలో చిక్కుకుంది. జమ్మూ కాశ్మీర్‌లో పొగమంచు కారణంగా రైలు, విమాన సర్వీసులు దెబ్బతింటున్నాయి. శ్రీనగర్ వాతావరణ కేంద్రం తెలిపిన వివరాల ప్రకారం జనవరి 4, 5 తేదీలలో రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో వర్షాలతో పాటు మంచు కురిసే అవకాశం ఉంది. జనవరి 8న కూడా ఇలాంటి వాతావరణ పరిస్థితులే ఉండనున్నాయి.



గురువారం । జనవరి । 4 । 2024
Thursday । 4 । January । 2024
email: sreechakratelugu@gmail.com

శ్రీచక్ర

ఎడిటోరియల్

## సంపాదకీయం

# ఇస్రో గగన విజయాలు అద్భుతం !

అంతరిక్షంలో విజయాలు అంత సులువుగా రావు. ఎంతో కఠోర పరిశ్రమ చేసినా ప్రకృతి ఒక్కోసారి వికటిస్తుంది. అందుకు చంద్రయాన్ -2 లో ఎదురైన సమస్యలే నిదర్శనం. కానీ తరవాత ప్రజ్ఞాన్ రోవర్ విజయవంతంగా చంద్రుడిపై కాలుమోపింది. గత ఏడాది చరిత్రాత్మక చంద్రయానంతో అద్భుతాన్ని సృష్టించిన భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రో, మరో అద్భుత విజయంతో ఈ కొత్త సంవత్సరాన్ని ప్రారంభించింది. కృష్ణబిలాల రహస్యాన్ని ఛేదించే క్రమంలో చేసిన ప్రయోగంతో కొత్త ఏడాదిని ఇస్రో ఘనంగా ప్రారంభించింది. అయితే ప్రతికూల పరిస్థితులు ఎప్పుడూ పొంచి ఉంటాయి. అంతరిక్షంలో మనం భూమ్మీద లాగా దూసుకుని పోలేం. అంచనాలు తలకిందులు అవుతాయి. ఒక్కోసారి విజయాలు వరిస్తాయి. ఇవన్నీ కూడా నిరంతర పరిశోధనల్లో భాగమే తప్ప ఇందులో విజయాలు, వైఫల్యాల లెక్కలకు తావు లేదు. ఇస్రో శాస్త్రవేత్తలు నిరంతరపరిశోధకులు. వారి పరిశోధనలకు ప్రతి ఒక్కరు తలవంచి అభినందించాల్సిందే. చంద్రయాన్ విజయం తరవాత ఇస్రో చేస్తున్న కృషి అద్భుతంగా ఉంది. కాస్మిక్ ఎక్స్‌రేలను అధ్యయనం చేయడానికి భారతదేశం ఇలా అంతరిక్షంలోనే ఒక అబ్జర్వేటరీని ఏర్పాటు చేసుకుంది. అమెరికా మాత్రమే ఈ విషయంలో మనకంటే ముందున్నది..ఇప్పుడు ఇస్రో చేపట్టిన పరిశోధన తో మనం కూడా సగర్వంగా ముందుకు సాగే అవకాశం వచ్చింది. కృష్ణబిలాలు, న్యూట్రాన్ స్టార్ల గురించి ఎంతోకొంత అవగాహన ఉన్నా, వాటి పుట్టుపూర్వోత్తరాల విషయంలో మనిషి నిరంతర అన్వేషణ సాగుతూనే ఉన్నది. చివరకు కాంతిని సైతం దిగమింగే బలమైన అయస్కాంత శక్తితో, లక్షలాది సూర్యుల ద్రవ్యరాశితో అంతులేని ఆకాశంలో అంతుచిక్కని బ్రహ్మ రహస్యమే కృష్ణబిలం. వాటినుంచి వెలువడే శక్తిమంతమైన ఎక్స్‌రేల ప్రవర్తనను సక్రమంగా విశ్లేషించినప్పుడు ఆవిర్భావక్రమాన్ని కొంతమేరకు అర్థం చేసుకోగలం. దీని గుట్టును కనుక్కునే లక్ష్యంతో ఇస్రో వేసిన అడుగు అద్భుతం అని చెప్పక తప్పదు. ఎక్స్‌రే పొలారిమీటర్ సాటిలైట్ ఎక్స్‌పోశాట్ మన ఖగోళ అధ్యయనంలో ఒక అద్భుత పురోగతి. తన ఐదేళ్ల జీవితకాలాన్ని ఇది ప్రధానంగా కృష్ణబిలాలను అధ్యయనం చేయడానికి వినియోగిస్తుంది. ఎక్స్‌రే ఫోటాన్లు, వాటి పోలరైజేషన్ తెలుసు కోవడం ద్వారా కృష్ణబిలాలు, న్యూట్రాన్ స్టార్ల రేడియేషన్ గుట్టు విప్పుతుంది. అంతరిక్షంనుంచి వెలువడే యాభై రకాల కాంతిపుంజాలను అధ్యయనం చేయడానికి అంతరిక్షంలోనే ఓ అబ్జర్వేటరీని నెలకొల్పుకోవడం ఇస్రో చేస్తున్న సాహస పరిశోధనగా గుర్తించాలి. ఇస్రో గతేడాది చంద్రయాన్ విజయం తక్కువేమీ కాదు. అత్యంత శక్తిమంతమైన బాహుబలి రాకెట్‌ను, సాంకేతికంగా అత్యున్నతమైన ఉపగ్రహాలను అభివృద్ధి చేసుకుంది. ఎక్స్‌పోశాట్ మాదిరిగానే, ఇటీవలి ఆదిత్య ఎల్1 కూడా స్పేస్ అబ్జర్వేటరీయే. జనవరి 6న ఆదిత్య ఎల్1 తన చిట్టచివరి విన్యాసాన్ని ముగించుకొని గమ్యాన్ని చేరబోతున్నది. ఆగస్టులో చంద్రయానం జరగ్గానే, సెప్టెంబర్ లోనే ఆదిత్యకు అంకురార్పణ చేయడం ఓ సాహసం. అత్యంత కఠినమైన చంద్రుడి దక్షిణ ధ్రువంలో సాఫ్ట్‌ల్యాండింగ్ విజయవంతం చేయడం ఇస్రో కీర్తికిరీటంలో ఓ కలికితురాయి. చంద్రుడిమీదకు సున్నితంగా వాలే ఆ 'ఫిఫ్టీన్ మినిట్స్ ఆఫ్ టెర్రర్'లో ఎదురయ్యే అవాంతరాలను ల్యాండర్ మాడ్యుల్ స్వయంగా అధిగమించే రీతిలో తయారు చేయడం ఇస్రో దూరదృష్టికి నిదర్శనం. ప్రయాణమార్గంలో అడ్డువచ్చిన అగాధాన్ని తనకుతానుగా తప్పించుకొని తిరిగి తనపని తాను చేసుకుపోయిన రోవర్ ప్రజ్ఞాన్ కూడా ఓ అద్భుతమే. చంద్రయాన్, ఆదిత్య మాత్రమే కాదు, గత ఏడాది రీయూజబుల్ లాంచ్ వెహికల్‌ను ఇస్రో విజయవంతంగా పరీక్షించింది. మానవ సహిత గగనయానికి అత్యంత కీలకమైన క్రూ ఎస్కేప్ మోడల్ పరీక్షను కూడా అది దిగ్విజయం చేసుకుంది. భారత అంతరిక్ష చరిత్రలో 2023 ఇస్రోకు విజయవంతమైన ఏడాది. చేతిలో 14ప్రాజెక్టులతో, మరిన్ని ఉన్నతమైన లక్ష్యాలతో ఈ కొత్త సంవత్సరంలో అది మరింత దూసుకుపోయేలా ప్రణాళికలు చేస్తోంది. భారతీయుల ఆకాంక్షలకు, విజ్ఞాన సామర్థ్యానికి, సాంకేతిక పరిణతికి నిదర్శనమైన ప్రజ్ఞాన్ రోవర్ చంద్రుడి ఉపరితలంపై కాలుమోపటం ద్వారా.. మనదేశ సత్తాను మరోమారు యావత్ ప్రపంచానికి చాటిచెప్పింది. అంతరిక్ష పరిశోధనల చరిత్రలోనే తొలిసారిగా చంద్రుడి దక్షిణ ధ్రువంపై రోవర్ దిగ్విజయంగా అడుగులు వేయడమన్నది ఇస్రో ఘన విజయానికి సూచిక. ఇప్పటికే రోదసి రంగంలో అనేక రికార్డులను నెలకొల్పింది. భారతీయుల ప్రతిభకు, చిత్తశుద్ధికి చంద్రయాన్ ఒక నిదర్శనంగా నిలుస్తుంనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇప్పటికే మన శాస్త్రవేత్తలు గొప్ప విజయం సాధించారు. మన దేశాన్ని గర్వపడేలా చేశారు. ఈ ప్రపంచానికి, సైన్స్‌కు, సమస్త మానవాళికి ఎంతో సేవ చేశారు. మన ప్రయాణం మరింత ధృడంగా కొనసాగించే సత్తా ఇస్రో శాస్త్రవేత్తలకు అందాలని భారతావని కోరుకుంటోంది. ఇలా భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో కృష్ణ బిలాల రహస్యం కోసం చేస్తున్న ప్రయత్నంలో భాగంగా మరో అరుదైన మైలురాయి సాధించి, భారత ఘనతను గగనాన నిలిపింది. అంతరిక్ష ప్రయోగాల వేదిక శ్రీహరికోటలో భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రో చరిత్ర సృష్టించింది. రోదసి రంగంలో అగ్రగాములుగా ఉన్న అమెరికా, రష్యాల సరసన భారత్ చేరింది. ఇప్పటికే చంద్రయాన్ యాత్ర చేపట్టింది. అంగారక కక్షలోకి ఉపగ్రహాన్ని ప్రవేశ పెట్టింది. ఇలా ఎన్నో విజయాలతో దూసుకుని పోతోంది. ఈ దశలో ఇస్రో పరిశోధనలకు మరింత ఆర్థిక సహకారం ఇవ్వాల్సి ఉంది. ఈ విజయం ఒక్క రోజులో సాధ్యం కాలేదు. దీని వెనుక దశాబ్దాల తరబడి నిరంత రాయంగా సాగిన శాస్త్రవేత్తల కృషి, కఠోర పట్టుదల ఉంది. అంతరిక్ష శక్తిగా ఎదగకుండా భారత్‌ను అడ్డుకోవాలన్న అంతర్జాతీయ రాజకీయాలు ఉన్నాయి. స్వావలంబన దిశలో ఇస్రో చేస్తున్న కృషికి నూతనంగా సాధించిన ఈ సామర్థ్యం ఎంతగానో ఉపయోగ పడనుంది. అన్ని ఆటంకాలను, అవరోధాలను ఎదుర్కొని సాధించిన విజయం కాబట్టే ఇది చారిత్రాత్మకం. ప్రతి భారతీయుడు గర్వించదగిన విజయమిది. ఇంతటి ఘన విజయాన్ని దేశానికి అందించిన శాస్త్రవేత్తలకు అభినందించాల్సిందే. ఎన్నిసార్లు... ఎన్ని రోజులయినా మన వాడి తగ్గగదని రుజువు చేశారు. ఆర్యభట్టుడు చూపిన మార్గంలో మన అంతరిక్ష పరిశోధనలు మరింతగా ముందుకు సాగాలని గుర్తు చేసేలా ప్రయోగాలు సఫలం అవుతున్న తీరు మన వాసిని చాటుతున్నాయి. భవిష్యత్ ఖగోళంలో ఇక భారత్ మాత్రమే చరిత్ర సృష్టించగలదని నిరూపించబోతున్నారు.

## వైసీపీకి రాజీనామా చేసిన ఎమ్మెల్సీకి జనసేనలో కీలక బాధ్యతలు

**అమరావతి,జనవరి3(శ్రీచక్ర):**

వైసీపీకి రాజీనామా చేసిన ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్‌కు జనసేనలో కీలక బాధ్యతలను అప్పగించారు. విశాఖ జిల్లా అధ్యక్షుడిగా వంశీకృష్ణ యాదవ్‌ను పవన్ కళ్యాణ్ నియమించారు. వంశీ నియామకాన్ని ఖరారు చేస్తూ జనసేన అధికారిక ప్రకటన చేసింది. ఇటీవల వైసీపీకి రాజీనామా చేసి పవన్ కళ్యాణ్ సమక్షంలో జనసేనలో చేరారు ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్. వైసీపీలో పోటీ చేసే అవకాశాలు రావని తెలియడంతో వంశీకృష్ణ వైసీపీకి రాజీనామా చేశారు. పవన్ సమక్షంలోనే జనసేనలో చేరారు. తనకు ప్రత్యక్ష రాజకీయాల్లో కొనసాగాలని ఉందని.. అందుకే తాను వైసీపీ నుంచి జనసేనలో చేరానని వంశీకృష్ణ యాదవ్ తెలిపారు. ఇటీవల జనసేన పార్టీలో చేరిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాను రాజకీయాల కోసం 60 ఎకరాల భూమి, 10 సైట్లు అమ్ముకున్నానని, తన రాజకీయ భవిష్యత్ నాశనం కావడానికి వైసీపీ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ కారణమని వంశీకృష్ణ ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లో ఆయనను ఓడించడమే లక్ష్యమని చెప్పుకొచ్చారు. ఇదిలా ఉండగా.. ఉత్తరాంధ్రకు చెందిన వంశీకృష్ణ గతంలో ప్రజారాజ్యంలో పనిచేశారు. యువరాజ్యం తరఫున అప్పటి ప్రభుత్వం పవన్‌తో కలిసి పోరాటం చేశారు. ప్రజారాజ్యం కాంగ్రెస్‌లో విలీనం కావడంతో వైసీపీలో చేరారు. విశాఖ నుంచి ఎమ్మెల్సీగా పని చేస్తున్న ఆయన.. జనసేనలో చేరడంతో తిరిగి పవన్‌తో కలిసి పని చేయనున్నారు. వంశీకృష్ణ జనసేనలో చేరడంపై పవన్ హర్షం వ్యక్తం చేశారు. ఉత్తరాంధ్రలో జనసేన బలోపేతానికి వంశీకృష్ణ కృషి చేస్తారని పవన్ భావిస్తున్నారు.

# రాష్ట్రానికి జగన్ అక్కర్లేదు







(మొదటి పేజీ తరువాయి)

చెందిన వైసీపీ నేతలు, కార్యకర్తలు టీడీపీలో చేరారు. చంద్రబాబు వారిని సాదరంగా కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. 45 ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్నా.. ఎంతో మంది ముఖ్యమంత్రులను చూశానని..ఇంత దారుణమైన సీఎంను, పాలనను మాత్రం ఎప్పుడూ చూడలేదని జగన్ పై చంద్రబాబు తీవ్రంగా మండిపడ్డారు. ఈ ప్రభుత్వం రూ.12 లక్షల కోట్లు అప్పులు చేసిందని.. అభివృద్ధి మాత్రం పూర్తిగా కుంటుపడిందన్నారు. వైసీపీ పాలనలో రాష్ట్రాన్ని అప్పులమయం చేశారని మండిపడ్డారు. పాఠశాలల భవనాలకు రంగులు వేయడమే అభివృద్ధి కాదు, అందులో చదువుకున్న విద్యార్థులకు మంచి ఉద్యోగాలు వస్తే.. అదే నిజమైన విద్యాభివృద్ధి అని చంద్రబాబు అన్నారు. టీడీపీ హయాంలో 100 సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశామన్నారు. వాటన్నింటినీ వైసీపీ ప్రభుత్వం రద్దు చేసిందని దుయ్యబట్టారు. టీడీపీ హాయంలో విదేశీ విద్య కోసం ఒక్కొక్కరికి రూ.15లక్షలు ఆర్థిక సాయం చేసిన ఘనత తమకే దక్కిందన్నారు. ఎమ్మెల్యేలను బదిలీ చేయడం తన జీవితంలో ఎప్పుడూ చూడలేదని చంద్రబాబు ఆరోపించారు. వైసీపీ నాయకులను ప్రజలు అసహ్యించుకుంటున్నారన్నారు. అందుకే ఎమ్మెల్యేలు, మంత్రులను ట్రాన్స్‌ఫర్ చేస్తున్నారన్నారు. ఐదేళ్లుగా ఎమ్మెల్యేలు తప్పులు చేస్తుంటే మీరు, మీ ఇంటెలిజెన్స్ ఏం చేసిందని బాబు ప్రశ్నించారు. ఎవరికి కావాల్సింది వారు దోచుకుతిన్నారన్నారు. ఇప్పుడేమో సర్వేల పేరుతో నాటకాలాడుతున్నారని బాబు విమర్శించారు. రాష్ట్రానికి జగన్ అక్కర్లేదని సర్వేలు చెబుతున్నాయన్నారు. ఇసుక, మద్యం దందాలతో రాష్ట్రాన్ని భ్రష్టుపట్టించారన్నారు. ప్రజా వ్యతిరేకత రాగానే ఎమ్మెల్యేలను మారుస్తున్నారన్నారు. జగన్.. రాజధాని మార్చలేరని, కనీసం విశాఖపట్నం కూడా వెళ్ల లేరని చంద్రబాబు ఆరోపించారు. ఏప్రిల్ తర్వాత టీడీపీ ప్రభుత్వమే వస్తుందని బాబు జోస్యం చెప్పారు. జగన్ మంచికి.. చెడుకీ తేడా తెలియని వ్యక్తి అన్నారు. టీడీపీ-జనసేన అధికారం కోసం ప్రయత్నించడం లేదన్నారు. 5 కోట్ల మంది ప్రజలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. జగన్ రాజకీయాల్లో లేకపోతే రాష్ట్రంలో ఇంత విధ్వంసం జరిగేది కాదన్నారు. జగన్ పార్టీనే కాకుండా రాష్ట్రాన్ని కూడా గందరగోళంలోకి నెట్టారని జగన్ పై చంద్రబాబు తీవ్రంగా మండిపడ్డారు. మరోవైపు విజయనగరంలో టీడీపీ కార్యకర్త కోరాడ అప్పారావు కుటుంబ సభ్యులను బుధవారం నారా భువనేశ్వరి పరామర్శించారు. చంద్రబాబు అరెస్ట్‌ను తట్టుకోలేక గుండెపోటుతో గతేడాది సెప్టెంబరు 10న అప్పారావు మృతిచెందాడు. దీంతో ఆ కుటుంబం తీవ్ర మనోవేదనకు గురి అయింది. బాధిత కుటుంబాన్ని బుధవారం నారా భువనేశ్వరి పరామర్శించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. భార్య పద్మావతి, కుమారుడు జయంత్‌సాయితో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. బాధిత కుటుంబానికి పార్టీ తరుపున రూ.3లక్షల చెక్కును అందించా రు. తెలుగుదేశం పార్టీ అన్ని విధాల అండగా ఉంటుందని నారా భువనేశ్వరి అప్పారావు కుటుంబసభ్యులకు భరోసా ఇచ్చారు.

# అన్న జగన్‌కు ఆహ్వానం

**అమరావతి,జనవరి3(శ్రీచక్ర):**

కుమారుడు వైఎస్ రాజారెడ్డి వివాహానికి సోదరుడు, ఏపీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని వైఎస్ షర్మిల ఆహ్వానించారు. బుధవారం సాయంత్రం తాడేపల్లిలోని జగన్ నివాసానికి వెళ్లిన షర్మిల.. జగన్, వదిన భారతికి శుభలేఖ ఇచ్చి.. అరగంటపాటు మాట్లాడారు. భేటీ అనంతరం తాడేపల్లి నుంచి నోవాటెల్ హోటల్‌కు బయలుదేరారు. అంతకుముందు మీడియా ఎయిర్‌పోర్టులో మీడియాతో మాట్లాడారు. 'పెళ్లి కదా... బ్రోకి చెప్పటానికి వచ్చాను' అని షర్మిల తెలిపారు. కాగా తాడేపల్లిలో చాలా కాలం తర్వాత అన్న జగన్, వదిన వైఎస్ భారతిలను షర్మిల కలిశారు. అంతకుముందు వైఎస్ షర్మిలారెడ్డి, వారి కుటుంబ సభ్యులకు ఎయిర్ పోర్టులో ఆళ్ల రామకృష్ణారెడ్డి స్వాగతం పలికారు. గన్నవరం ఎయిర్ పోర్టు నుంచి తాడేపల్లిలోని సీఎం జగన్ నివాసానికి షర్మిల బయల్దేరి వెళ్లారు.'షర్మిల కాంగ్రెస్ పార్టీలో చేరిన తర్వాత నేను చేరతాను. కాంగ్రెస్ పార్టీ ఏ బాధ్యతలు ఇచ్చిన ఇవ్వకపోయినా పార్టీ బలోపేతానికి కృషి చేస్తాను. వైఎస్ జగన్మోహన్ రెడ్డితో పాటు పార్టీని వీడి వచ్చాను. కాంగ్రెస్ పార్టీ దశాబ్దాలుగా బలంగా ఉన్నటువంటి పార్టీ. బలమైన నాయకత్వం కాంగ్రెస్ పార్టీలో ఉంది. కాంగ్రెస్ పార్టీలోకి వచ్చే వ్యక్తుల గురించి అధిష్టానం చూసుకుంటుంది. వారితో చర్చలన్నీ పార్టీనే జరుపుతోంది.' అని ఆళ్ల రామకృష్ణారెడ్డి అన్నారు.వైఎస్ షర్మిల తన సోదరుడు, ఏపీ ముఖ్యమంత్రి జగన్ ను కలిశారు. తన కుమారుడి నిశ్చితార్థం జనవరి 22న జరగనున్నందున ఆహ్వానపత్రికను అందించా రు. షర్మిల వెంట భర్త అనిల్, కుమారుడు వైఎస్ రాజారెడ్డి, కుటుంబసభ్యులు కూడా ఉన్నారు. అరగంట పాటు వైఎస్ షర్మిల, జగన్ కుటుంబాలు సమావేశం అయినట్లు సమాచారం. లోనికి మీడియాను అనుమతించ లేదు. అన్న వైఎస్ జగన్, వదిన వైఎస్ భారతిని కలిసి తన కుమారుడు రాజారెడ్డి వివాహ ఆహ్వాన పత్రికను షర్మిల అందించారు. అనంతరం విజయవాడలోని నోవాటెల్ హోటల్‌కు షర్మిల బయలుదేరి వెళ్లారు. అంతకుముందు వైఎస్ షర్మిల, ఆమె కుటుంబ సభ్యులు కడప నుంచి ప్రత్యేక విమానంలో గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్నారు. అక్కడి నుంచి భారీ బందోబస్తు నడుమ ఆమె తాడేపల్లిలోని సీఎం జగన్ నివాసానికి వెళ్లారు. షర్మిల ఎయిర్ పోర్టుకు చేరుకోగానే ఆమెకు ఘన స్వాగతం లభించింది. ఆమె ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలిగా పదవీ బాధ్యతలు చేపడతారనే ప్రచారం నేపథ్యంలో కాంగ్రెస్ అభిమానులు, షర్మిల మద్దతుదారులు చాలా మంది గన్నవరం ఎయిర్ పోర్టుకు చేరుకున్నారు. దీంతో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎయిర్ పోర్టు వద్ద షర్మిల మాట్లాడుతూ.. తన కుమారుడి నిశ్చితార్థ వేడుకకు ఆహ్వాన పత్రికను జగన్ కు అందించడానికి వచ్చానని చెప్పారు. ఇలాంటి వేడుకలకు అందర్నీ ఆహ్వానించాలి కాబట్టి.. తన సోదరుడి వద్దకు వస్తున్నట్లు చెప్పారు. వైఎస్ షర్మిల, వారి కుటుంబ సభ్యులకు ఎయిర్ పోర్టులో ఆళ్ల రామకృష్ణారెడ్డి స్వాగతం పలికారు.

# మెట్రోరైలు విస్తరణపై స్పష్టత ఇచ్చిన రేవంత్ సర్కార్

**హైదరాబాద్, జనవరి 3(శ్రీచక్ర):**

హైదరాబాద్ నగరంలో మెట్రోరైలు విస్తరణపై కొత్త ప్రభుత్వం స్పష్టత ఇచ్చింది. గతం లో ప్రతిపాదించిన కొన్నింటిని నిలిపేస్తూ.. మరికొన్నింటిని కొనసాగిస్తూ.. కొత్తగా కొన్ని మార్గాల్లో పొడిగించాలని నిర్ణయించింది. ఎక్కువ ప్రాంతాలను కలిపేలా మార్గాలను నిర్దేశిం చింది. ఐదు మార్గాలలో 76 కి.మీ. మేర మెట్రో విస్తరణ తమ ప్రాధాన్యమని స్పష్టం చేసింది. ఐటీ కారిడార్‌కు ఇప్పటివరకు సరైన ప్రజారవాణా లేదు. రాయదుర్గం వరకే మెట్రో ఉంది. దీంతో ఇక్కడి నుంచి ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ చేరుకోవడానికి ఉదయం గంటన్నరపాటు ట్రాఫిక్‌లో నరకంగా ఉంటోంది. కొత్తగా విస్తరించే మార్గాల్లో రాయదుర్గం నుంచి గచ్చిబౌలి, విప్రో, అమెరికన్ కాన్సులేట్, ÷నాన్షియల్ డిస్ట్రిక్ట్ వరకు 12 కి.మీ. నిర్మించనున్నారు. దీంతో ట్రాఫిక్ కష్టాల నుంచి ఊరట లభి స్తుంది. మరోవైపు ఎక్కువ మంది ప్రయోజనం కల్గించే మార్గాలపై కొత్త ప్రభుత్వం దృష్టి సారించిం ది. జాతీయ రహదారి కూడలిలో..: బెంగళూరు జాతీయ రహదారి సిటీలోకి ప్రవేశించే ఆరాంఘర్ వద్ద నిత్యం ఎంతో రద్దీగా ఉంటుంది. దూర ప్రాంత బస్సుల కోసం ఇక్కడే ఎక్కువ మంది ఎదురు చూస్తుంటారు. ఈ ప్రాంతానికి మెట్రో అనుసంధానం లేకపోవడంతో సిటీకి చేరుకోవడానికి ట్రాఫిక్‌లో ఎక్కువ సమయం పడుతోంది. నాగోల్ నుంచి ఎల్బీనగర్, ఎల్బీనగర్ నుంచి చంద్రాయణగుట్ట జంక్షన్,



అక్కడి నుంచి ఆరాంఘర్ వరకు మెట్రోని విస్తరించాలని నిర్ణయించి అధ్యయనం చేయాల ని అధికారులను ప్రభుత్వం ఆదేశించింది. 19 కి.మీ. ఉండే ఈ మార్గం కొత్త హైకోర్టు నిర్మించే ప్రాంతాన్ని కూడా కలుపుతుంది.

# బంజారా చరిత్రపై పుస్తకం

- ఆవిష్కరించిన సిఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,జనవరి3(శ్రీచక్ర):**

లిఖిత చరిత్ర లేని బంజారా గిరిజన తెగ ఘనమైన చరిత్రను పుస్తక రూపంలో సమాజానికి అందించడం అభినందనీయమని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఉస్మానియా యూని వర్సిటీ తెలుగు విభాగం ప్రొఫెసర్ సూర్యాధనంజయ్, మాజీ సీటీవో డాక్టర్ ధనంజయ్ నాయక్ సంయుక్తంగా రచించిన 'బంజారా చరిత్ర'పుస్తకాన్ని ముఖ్యమంత్రి బుధవారం ఆవిష్కరించారు. అనంతరం రచయితలు మొదటి ప్రతిని రేవంత్‌రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. బంజారాల చరిత్ర ఎంతో గొప్పదని అన్నారు. బంజారాల చరిత్రను గ్రంథస్తం చేసేందుకు విశేష కృషి చేసిన రచయితలను అభినందించారు. అనంతరం రచయితలు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చేతుల మీదుగా పుస్తకాన్ని ఆవిష్కరింపజేసుకోవడం ఆనందంగా ఉందన్నారు. రేవంత్‌రెడ్డి నాయకత్వం లోని కాంగ్రెస్ ప్రభుత్వం సమర్థవంతంగా పనిచేసి, రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నడుపుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# ట్యాబ్ బేస్డ్ పరీక్షలపై పైలెట్ ప్రాజెక్టు





- డీఈఓ రంగారెడ్డి

**పెద్దకడబూరు, జనవరి 3 (శ్రీచక్ర) :**

ట్యాబ్ బేస్డ్ పరీక్షలపై జిల్లాలో పెద్దకడబూరు కేజీబీవీని, హొళగుంద, ఎమ్మిగనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గోనెగండ్ల ఆదర్శ పాఠశాలలను పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసినట్లు జిల్లా విద్యాధికారి రంగారెడ్డి తెలిపారు. బుధవారం పెద్దకడబూరులోని కస్తూరి బా గాంధీ గురుకుల విద్యాలయాన్ని డీఈఓ రంగారెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన స్టాక్ రూమ్, విద్యాలయంలో అమలవుతున్న మెనూ పట్టిక, విద్యా బోధనపై ఆరా తీశారు. విద్యాలయంలో 8వ తరగతి బాలికలు ట్యాబుల వాడకాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇప్పటికే ట్యాబ్ బేస్డ్ పరీక్షలపై ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో విద్యార్థులు ట్యాబుల ద్వారానే పరీక్షలు రాయాల్సి ఉంటుందన్నారు. పెద్దకడబూరు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, ఆదర్శ పాఠశాల, కస్తూరి బా గాంధీ గురుకుల విద్యాలయంలో ఈ ఏడాది పదవ తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా చర్యలు తీసుకోవాలని ఎంఈఓలు సువర్ణ సునియం, రామ్మూర్తిలను ఆదేశించారు. గత ఏడాది మండలంలో పదో తరగతి ఉత్తీర్ణత శాతం ఆశాజనకంగా లేదని, ఈ సంవత్సరం పదో తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి ధన్ రాజ్, ఎస్ఓ రుక్సానా పర్వీన్, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ రంగన్న తదితరులు పాల్గొన్నారు.

## మెగా డీఎస్సీ విడుదల చేయమంటే అక్రమ అరెస్టులా

- నగర కార్యదర్శి డి.ఎం. ఓబులేసు

**కడప, జనవరి 3 (శ్రీచక్ర) :**




మెగా డీఎస్సీ విడుదల చేయమంటే అక్రమ అరెస్టులా రాష్ట్ర ప్రభుత్వం మెగా డిఎస్సీ విడుదల చేయాలని విజయవాడ లోని విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ కార్యాల యం ఎదుట శాంతియుతంగా ఆందోళన అందజేస్తున్న నాయకులను పోలీసులు అక్రమ అరెస్టులు చేయడాన్ని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య నగర కార్యదర్శి డి.ఎం. ఓబులేసు తీవ్రంగా ఖండించారు.విజయవాడలో డివైఎఫ్ఐ డివైఎఫ్ఐ నాయకులు అక్రమ అరెస్టులు ను నిరసిస్తూ కడప పూలె సర్కిల్ లో నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా డి. ఎం. ఓబులేసు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్షంలో పాదయాత్ర లో ఏటా డిఎస్సీ విడుదల చేస్తామని హామీ ఇచ్చి గడిచిన నాలుగు సంవత్సరాల ఏడు నెలలు గడుస్తున్నా ఒక్క డిఎస్సీ కూడా విడుదల చేయకపోవడం దారుణం అన్నారు.ఇంతకీ డిఎస్సీ విడుదల చేయాలనే ఆలోచన ముఖ్యమంత్రికి లేదు అన్నారు.నిరుద్యోగులు డిఎస్సీ కోసం ఎదురుచూస్తూ కోచింగ్ సెంటర్లలో వేల రూపాయలు డబ్బులు ఖర్చు పెట్టుకొని కోచింగ్ లు తీసుకుంటున్నారు అన్నారు.ఉద్యోగాలు రాక బలవన్మరణాలకు పాల్పడుతున్నారు అన్నారు.డిఎస్సీ విడుదల చేయాలని అడిగితే అక్రమంగా నియంతలా,నిరంకుశంగా,కర్కశంగా,బట్టలు చించి అరెస్టులు చేయడం దేనికి నిదర్శనం అన్నారు.రానున్నది ఎన్నికల కాలం అని నిరుద్యోగులు తగిన రీతిలో బుద్ధి చెబుతారని హెచ్చరించారు.తక్షణమే 25000 పోస్టులలో మెగా డిఎస్సీ విడదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం అన్నారు.కార్యక్రమంలో డివైఎఫ్ఐ నగర ఉపాధ్యక్షులు విజయ్ పవన్ నాయకులు ఉదయ్ గిరి భాష తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగాసావిత్రిబాయిపూలే జయంతి వేడుకలు

**కడప, జనవరి 3 (శ్రీచక్ర) :**




సమాజంలో అసమానతల మీద అలుపెరుగని పోరాటం చేసి, మహిళా హక్కుల కోసం విశేష కృషి చేసిన సావిత్రిబాయి పూలే 193వ జయంతి సందర్భంగా కడప నగరంలోని రాయలసీమ విద్యార్థి యువజన సంఘం (ఆర్ ఎస్ వైఎఫ్) రాష్ట్ర కార్యాలయంలో బుధవారం నాడు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ వైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కన్నెలూరు శంకర్ మాట్లాడుతూ సావిత్రి భాయి పూలే స్త్రీ విముక్తి కోసం మహిళలకు బాలికలకు విద్యను అందించి అనేక పాఠశాలలను స్థాపించి మహిళలకు విద్యభ్యున్నితికి కృషి చేశారని దేశంలో తొలి మహిళా ఉపాధ్యాయురాలు గా ఆనాటి మహిళలకు చదువు వద్దంటూ వివక్ష గురిచేశారని వారి ఆంక్షలను ధిక్కరించి వారికి సవాలుగా నిలిచి ఎన్నో అవమానాలకు ఎదుర్కొని బాలికలకు మహిళలకు చైతన్యాన్ని నింపి బాలికలకు మహిళలకు విద్యను అందించారని కొనియాడారు.మూడ నమ్మకాలు, వివక్షత,బాల్యవివాహాలు మీద అనేక పోరాటాలు చేశారని తెలిపారు.1848సంవత్సర%శీ% లోనే తొలి మహిళ పాఠశాలను స్థాపించినది అనాథ బాలికలకోసం ఆశ్రమాలు స్థాపించి విద్యను జ్ఞానమును, బోధించిన మహాజ్ఞానీ, తన భర్త జ్యోతిరావు పూలే గారికి అండగా ఉండి ఎన్నో సామజిక ఉద్యమాలు చేశారని 1876బి76సం.లో మహారాష్ట్రలో విపరీతమైన కరువు వచ్చిన సందర్భంలో వీరు నివసించే ప్రాంతంలో దాన్యము సేకరించి రొట్టెలు, గంజి కేంద్రాలు స్థాపించి ఎన్నో ప్రాణాలు కాపాడారని కావున జనవరి 3 జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా కేంద్ర,రాష్ట్ర ప్రభత్వాలు ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు... ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ వైఫ్ జిల్లా కార్యదర్శి ఓరుగంటి నాగేంద్రబాబు,జిల్లా నాయకులు శివప్రసాద్,శ్రీనాధ్, నగర నాయకులు దుర్గాప్రసాద్,సుధీర్,విష్ణువర్ధన్ రెడ్డి, మహమ్మద్ రసూల్,పీరుల్లా పాల్గోన్నారు.

# బస్టాండ్‌లో దుర్గంధం




**కడప సిటీ, జనవరి 3 (శ్రీచక్ర) :**

దుర్గంధంతో కూడినటువంటి వాసన భరాయించలేక అశోక్ నగర్ పుట్ట దగ్గర బస్ స్టాప్‌ను ప్రజలు వినియోగించుకొనడానికి నిరుపయోగంగా మారిందని, అక్కడే ఉన్నటువంటి ట్రాన్స్ఫారానికి ఏమైనా మరమ్మతులు వచ్చినా దాని రిపేర్ చేయటానికి కరెంటు సిబ్బంది కూడా చాలా బాధపడుతున్నారు. పారిశుద్ధ్య కార్మికుల సమ్మె వలన ప్రత్యన్నాయా మార్గాలు మున్సిపాలిటీ సిబ్బంది చేయకపోవడం కారణంగా చెత్త ఎక్కువ డంప్ అవడం కారణంగా, ఆ చెత్తలో కుక్కలు పందులు వీర విహారం చేస్తుండగా ఆ యొక్క జంతువులు ఒకటికి ఒకటి దెబ్బలాడుకొనుసు బస్టాండ్ లో వేచి ఉన్నట్టువంటి ప్రయాణాలు మీద పడుచుండగా చాలామంది గాయపడినారు. చుట్టుపక్కల ఉన్నటువంటి షాపులవారు, ఉదయమే డ్యూటీ కి వెళ్లే ఉద్యోగస్తులు, స్కూల్ కి వెళ్ళేటటువంటి పిల్లలు ఆ బస్టాండ్ ని ఉపయోగించుకుంటానికి భయపడుతున్నారు. కాబట్టి తక్షణమే మున్సిపాలిటీ సిబ్బంది అక్కడ చెత్త బిన్నును ఏర్పాటు చేయాలని అక్కడ ఉన్నటువంటి ప్రజలంతా కోరుచున్నారు.

## మున్సిపల్ ఔట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

**కడప సిటీ, జనవరి 3 (శ్రీచక్ర) :**

సమ్మె సందర్భంగా నగరపాలక సంస్థ కార్యాలయం వద్ద ఆందోళన ఏఐటీయూసీ పర్మినెంట్ చేయండి లేదా సమాన పనికి సమాన వేతనం చెల్లించండి అంటూ మున్సిపల్ కార్మిక సంఘాల జేఏసీ రాష్ట్ర జెఎసి పిలుపు మేరకు బుధవారము ఉదయం నుండి కడప నగరపాలక సంస్థ పరిధిలో మున్సిపల్ కార్మికులు సమ్మె బాట పట్టారు అనంతరం స్థానిక నగరపాలక సంస్థ కార్యాలయం వద్ద నిరసన ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ నగర అధ్యక్ష కార్యదర్శులు నరసింహులు, తారక రామారావు మాట్లాడుతూ పురపాలక శాఖా మంత్రి ఆదిమూలపు సురేష్ సెక్రటరేట్ నందు ఛాంబర్ లో జేఏసీ తో జరిపిన చర్చల్లో పురోగతి లేదని ప్రభుత్వం కార్మికుల పట్ల చాలా మొండి వైఖిరి అవలంబిస్తున్నారన్నారు. మంత్రులు మున్సిపల్ వర్కర్స్ జేఏసీ తలపెట్టిన సమ్మెను ఆపాలని చెపుతున్నారే కానీ హామీలను అమలుచేస్తామని చెప్పలేక పోవడం దుర్మార్గం అన్నారు. పర్మినెంట్ అంశం సాధ్యం కాదని సజ్జల చెపుతున్నారని అలాంటప్పుడు పాదయాత్రలో, అసెంబ్లీలో ఎందుకు ముఖ్యమంత్రి జగన్ హామీ ఇచ్చారని ప్రశ్నించారు. పెరుగుతున్న ధరలు అనుగుణంగా వేతనాలు పెరగక పోతే ఎలా బతకాలని నెలకు 13 వేలు దేనికి చరిపోతాయని తెలిపారు. మీకు పెంచితే అపోస్ అందరికి పెంచలనీ సజ్జల చెప్పడం అతని అవివేకనాకి నిదర్శనం అన్నారు. పని భారం తగ్గించాలని, సమానపనికి సమాన వేతనం ఇవ్వాలని, కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని కోరారు, లేనిపక్షంలో ఈ వైసీపీ ప్రభుత్వాన్ని ఇంటికి పంపిస్తామని పిలుపు నిచ్చారు. ఇంజనీరింగ్ విభాగ సిబ్బందికి,స్కూల్ స్విపర్లకు,టాయిలెట్ వర్కర్లకు,డ్రైవర్లకు స్కిల్డ్, హై స్కిల్డ్ వేతనాలు పెంచాలని, సరండర్ లీవుల ఎంక్యాష్మెంట్,పెండింగ్ డియేలు,ఇంక్రిమెంట్లు కార్మికుల ఖాతాల్లో వేయించాల్ని ప్రభుత్వ సెలవులు అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి నాయకులు కంచుపాటి జాన్, చంద్ర, వెంకటాద్రి, మేలింగ్ రాజశేఖర్, బక్క రాజేష్, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## పుత్తాకు శుభాకాంక్షలు తెలిపిన రాము నాయక్

**కడప, జనవరి 3 (శ్రీచక్ర) :**

కమలాపురం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి పుత్తా నరసింహారెడ్డికి కడప పార్లమెంటరీ ఎస్టీ సెల్ కార్యదర్శి రాము నాయక్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పుత్తా మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన సూచించారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని అఖండ మెజార్టీతో గెలిపించాలని ఆయన ఆదేశించారు. అనంతరం రాము నాయక్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం ఎన్ని ఆటంకాలు వచ్చినా అధిగమించి టిడిపి గెలుపు కోసం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## డోన్ రాజకీయాల్లో ప్రకంపనలు రేపుతున్న మర్రి గోవిందరాజ్

**కర్నూలు, జనవరి 3(శ్రీచక్ర) :**



ఆలిండియా రైల్వే ఉద్యోగుల సంఘం సీనియర్ నేత మర్రి రాఘవయ్య కుమారుడు మర్రి గోవిందరాజ్ రాజకీయంగా మరో అడుగు వేస్తున్నట్లు వస్తున్న వార్తలు డోన్ రాజకీయాల్లో ప్రకంపనలు రేపుతున్నాయి. నియోజకవర్గంలో గట్టి పట్టున్న నాయకుడు కావడంతో గోవిందరాజ్ తీసుకోబోయే నిర్ణయంపై తీవ్ర ఉత్కంఠ నెలకొంది. రైల్వే ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం దశాబ్దాల తరబడి పోరాడుతున్న మర్రి రాఘవయ్య కుటుంబానికి జాతీయస్థాయిలో సైతం మంచి గుర్తింపు ఉంది. అయితే ఆయా పార్టీలు రాజకీయంగా తమకు ఎటువంటి న్యాయం చేయలేదనే అసంతృప్తి మర్రి కుటుంబీకుల్లో ఉంది. ఈ నేపథ్యంలో మర్రి గోవిందరాజ్ రాజకీయంగా ఒక నిర్ణయం తీసుకోబోతున్నారనే వార్త గుప్పుమనడంతో డోన్ నియోజకవర్గం ఉలిక్కిపడింది. బలిజ సామాజికవర్గానికి చెందిన మర్రి గోవిందరాజ్ ఏ నిర్ణయం తీసుకున్నా అది తమపై తీవ్ర ప్రభావం చూపుతుందని ఆయా పార్టీల నేతలు ఆందోళన చెందుతున్నారు.

## రజకుల అభివృద్ధి టీడీపీతోనే సాధ్యం

- కర్నూలు టీడీపీ ఇన్‌చార్జ్ టీజీ భరత్
- టీజీ భరత్ సమక్షంలో టీడీపీలో చేరిన కర్నూలు సిటీ రజక యూత్ అధ్యక్షుడు, సభ్యులు




**కర్నూలు, జనవరి 3(శ్రీచక్ర):**

రజకుల అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమవుతుందని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ టి.జి భరత్ అన్నారు. బుధవారం నగరంలోని మౌర్య ఇన్‌లోని టి.జి భరత్ కార్యాలయంలో కర్నూలు సిటీ రజక యూత్ అధ్యక్షుడు సూర్యనారాయణ, ఇతర సభ్యులు.. టి.జి భరత్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. టి.జి భరత్ వీరికి కండువాలు వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. తెలుగుదేశం పార్టీకి మద్దతు తెలిపిన రజకులకు టి.జి భరత్ ధన్యవాదాలు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో తనను గెలిపించేందుకు సమిష్టిగా కష్టపడాలని రజకులకు సూచించారు. రజకుల సంక్షేమం కోసం టిడిపి కృషి చేస్తుందన్నారు. డిగ్రీలు చదువుకున్న రజకులకు తాను గెలిచిన తర్వాత ఉద్యోగావకాశాలు కల్పిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం కర్నూలు సిటీ రజక యూత్ అధ్యక్షులు బాపనపల్లి సూర్యనారాయణ మాట్లాడుతూ కర్నూల్లో టి.జి భరత్ గెలుపు కోసం కృషి చేస్తామన్నారు. ప్రజలకు నిస్వార్థంగా సేవ చేసేందుకు టి.జి భరత్ రాజకీయాల్లోకి రావడం సంతోషమన్నారు. ఇలాంటి వ్యక్తుల వల్లే నగరం అభివృద్ధి చెందుతుందన్న నమ్మకం తమకు ఉందన్నారు. పార్టీలో చేరిన వారిలో వైస్ ప్రెసిడెంట్ బాలరాజు, మధుబాబు, రఘువరన్, భరత్, మధు కుమార్, తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, తదితరులు ఉన్నారు.

## సావిత్రిబాయి పూలే ఆశయాలు సాధిద్దాం



**పెద్దకడబూరు, జనవరి 3 (శ్రీచక్ర) :**

బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, మహిళా అక్షరాస్యత, బాలికావిద్య, సమాజాభివృద్ధి కోసం కృషి చేసిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే ఆశయాలను సాధించేందుకు నిరంతర కృషి చేయాలని మండల విద్యాధికారులు సువర్ణ సునియం, రామ్మూర్తి అన్నారు. బుధవారం పెద్దకడబూరులోని ఎంఆర్సీ భవనం నందు ఎస్టీయు ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మ జ్యోతి రావ్ పూలే, సావిత్రిబాయి పూలే 19వ సంవత్సరంలోనే నిరక్షరాస్యత నిర్మూలనకు, కులమత బేధాలకు, అస్పృశ్యత నివారణకు, సమ సమాజ స్థాపనకు విశేష కృషి చేశారని, వారి సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఉపాధ్యాయులందరూ తమ వృత్తి పట్ల గౌరవంతో పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించి సమ సమాజ స్థాపనకు కృషి చేయడం ద్వారా సావిత్రిబాయి పూలే ఆశయాలను సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయు నాయకులు స్వర్ణలత, వెంకటేశ్వర్లు, రాజశేఖర్, లక్ష్మీ నారాయణ నాయక్, షబ్బీర్, తులసీరామ్, లక్ష్మణ్, బీరప్ప తదితరులు పాల్గొన్నారు.

## వైయస్ షర్మిలమ్మను కలిసిన అన్నమయ్య కాంగ్రెస్ నేతలు

**రాయచోటి, జనవరి 3(శ్రీచక్ర) :**



దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి కూతురు వైయస్ షర్మిల బుధవారం ఇడుపులపాయకు విచ్చేసిన సందర్భంగా అన్నమయ్య జిల్లా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు రాజంపేట పార్లమెంటరీ నేత సింగం రామకృష్ణారెడ్డి, మదనపల్లి కన్వీనర్ లీల శ్రీనివాస్, తంబాలపల్లి కన్వీనర్ సోమశేఖర్ రెడ్డి, బాలమంచి కాంగ్రెస్ అధ్యక్షులు పృద్వి, అన్నమయ్య జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు చెన్న కృష్ణ,మదనపల్లి యువజన కాంగ్రెస్ నాయకులు పవన్ కుమార్ లు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పం అందించి ఆప్యాయంగా పలకరించారు. ఈ సందర్భంగా షర్మిలా మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవం తెచ్చేందుకు కృషి అందరూ చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

# మాట ఇచ్చాడు-నెరవేర్చాడు

- పండుగలా వైఎస్సార్ పెన్షన్ కానుక పంపిణీ
- ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి

**ప్రొద్దుటూరు, జనవరి 3 (శ్రీచక్ర) :**

రాష్ట్రంలో అవ్వతాతలకు ఎక్కడా లేనివిధంగా 3000 రూపాయలు మాట తప్పకుండా ఇచ్చిన హామీని నెరవేర్చిన ప్రజానాయకుడు సీఎం జగనన్న అని ప్రొద్దుటూరు ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం నందు ప్రొద్దుటూరు ఎంపీడీవో కార్యాలయం నందు వైయస్సార్ పెన్షన్ కానుక పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాచమల్లు మాట్లాడుతూ, వివిధ రకాల పెంక్షన్స్ 2750 రూపాయల నుండి 3000 రూపాయలకు పెంచి అవ్వా తాతల ముఖము లో చిరునవ్వు కు కారణమైన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మాత్రమేనని అన్నారు. నవరత్నాల లో భాగంగా వైఎస్సార్ పె%శీ%క్షన్ కానుక క్రింద వృద్దులకు, వికలాంగులకు, వితంతువులకు, ఒంటరి మహిళలకు, చేనేతలకు, కల్లు గీత కార్మికులకు ఇచ్చే పె%శీ%క్షన్ ను 2750 రూపాయల నుండి 3000 రూపాయలు పెంచి వారికి అంది%శీ%చిన ఘనత మన సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కే దక్కుతుందన్నారు.ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం మండల స్థాయిలో, మునిసిపల్ పరిధిలో ఒక పండుగ వాతావరణం లో నిర్వహించాలని రూపకల్పన చేశారన్నారు. ఈ కార్యక్రమాన్ని జూన్ 8 వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా 66 లక్షల 34 వేల మందికి పెంక్షన్లు, నూతన సంవత్సర కానుకగా మరో 1,17,161 పెక్షన్స్ ను అందజేసి ఇందుకోసం 1968 కోట్ల రూపాయల నిధులు విడుదల చేసి భారతదేశ చరిత్ర లోనే ఏ ముఖ్యమంత్రి చేయలేని విధంగా నూతన అధ్యాయానికి తెర తీశారన్నారు. గడిచిన 55 నెలల కాలము లో వైఎస్సార్సీపీ ప్రభుత్వం వైఎస్సార్ పె%శీ%క్షన్ కానుక క్రింద వివిధ రకాల పెక్షన్లకు సుమారు 83,526 కోట్ల రూపాయలు ఏటువంటి అవినీతికి తావు లేకుండా నేరుగా లబ్ది దారులకు అంది%శీ%చిదన్నారు. గత టీడీపీ ప్రభుత్వ హాయమం లో కేవలం 39 లక్షల మంది కి మాత్రమే పెంక్షన్లు అందజేశారన్నారు. అవి కూడా జన్మభూమి కమిటీ లు లంచాలు తీసుకొని సిఫారసు చేసినవే.గత టీడీపీ ప్రభుత్వం లో పెక్షన్ తీసుకోవాలంటే పంచాయతీ బోర్డుల వద్ద వృద్దులు,వికలాంగులు పడిన అవస్థలను ప్రజలు గమనిచా రన్నారు. మన ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తరువాత రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 15004 సచివాలయాల ద్వారా 2లక్షల 6 వేల మంది వాలంటీర్ల సహాయం తో సర్యోదయానికన్న ముందే అవ్వా తాతలకు పేంక్షన్స్ అందజేయడం జరుగుతాఉ%శీ% దన్నారు. ఇన్ని మంచి కార్యక్రమాలు చేసే మన ముఖ్యమంత్రి జగనన్నను రాబోయే ఎన్నికలలో మరో మారు ఆశీర్వదించి ముఖ్యమంత్రిని చేసుకోవాలని ఈ సందర్భంగా అవ్వ తాతలను కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు, కమిషనర్ రమణయ్య. వైసీపీ పట్టణ అధ్యక్షుడు కామిశెట్టి బాబు, వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, రాయలసీమ పోలీస్ కంప్లైంట్ సభ్యులు కాకర్ల నాగ శేషారెడ్డి, కో ఆప్షన్ నెంబర్లు వైసిపి కౌన్సిలర్లు వైసీపీ నాయకులు కార్యకర్తలు అవ్వ తాతలు తదితరులు పాల్గొన్నారు





# వేమన ప్రతిభ పురస్కార్.. ఏబీవీపీ ఉత్తమ విద్యార్థి అభినందన సభ



**కడపసిటీ, జనవరి 3 (శ్రీచక్ర) :**

వేమన ప్రతిభా పురస్కార్ ఉత్తమ విద్యార్థి అభినందన సభ కడప నగరంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించడం జరిగింది.ఉత్తమ విద్యార్థి అభినందన సభకు ముఖ్యఅతిథిగా కడప నగర ఎంఆర్ఓ శివరామిరెడ్డి గారు ముఖ్య వక్తగా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కోడూరు మల్లికార్జున గారు విచ్చేయడం జరిగింది ఈ సందర్భంగా ఎమ్మార్వో శివరామిరెడ్డి గారు మాట్లాడుతూ తను కూడా ప్రభుత్వ కళాశాలలో చదువుకొని ఈ స్థాయికి వచ్చానని ప్రతి ఒక్కరూ కష్టపడి చదివి ఉత్తమ లక్షణాలు అలవర్చుకొని సమాజంలో మంచి పౌరునిగా గుర్తింపు పొంది జీవించాలని విద్యార్థులకు మార్గ నిర్దేశం చేశారు చేశారు. అలాగే రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కోడూరు మల్లికార్జున గారు మాట్లాడుతూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) గత 75 సంవత్సరాలుగా విద్యార్థులను ప్రోత్సహిస్తూ ప్రతి సంవత్సరం ఉత్తమ విద్యార్థి అభినంద సభ పేరుతో ఉత్తమ లక్షణాలు మరియు కష్టపడి చదువుకునే విద్యార్థులకు ప్రోత్సహించే విధంగా ఉత్తమ విద్యార్థి అభినందన సభ కార్యక్రమం నిర్వహిస్తున్నాం. విద్యార్థులు ఇంకా మెరుగ్గా ఉండాలని వాళ్లకి జ్ఞాపిక మరియు సర్టిఫికెట్ ఇవ్వడం జరుగుతుంది అని అన్నారు.. అనంతరం ఎమ్మార్వో గారి చేతుల మీదుగా ఉత్తమ విద్యార్థులకు జ్ఞాపిక మరియు సర్టిఫికెట్లు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ నూరిజహాన్ గారు, రాష్ట్ర కార్య సమితి సభ్యులు పెంచలయ్య, కార్యకర్తలు చరణ్, పవన్,వంశీ,అశోక్ మరియు వివిధ కళాశాల నుంచి ఉత్తమ విద్యార్థులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# సమస్యల పరిష్కారానికి ప్రవీణ్ ప్రకాష్‌కు వినతి



**కడప, జనవరి 3 (శ్రీచక్ర) :**

ప్రస్తుత విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎమ్ వి రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఉపాధ్యాయ సంఘం నాయకులు ప్రిన్సిపల్ సెక్రెటరీ ప్రవీణ్ ప్రకాష్ కు వినతి పత్రం అందజేశారు. బుధవారం సాయంత్రం ఆయనను సచివాలయంలోని ఆయన కార్యాలయంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం విద్యారంగంలో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చొరవ చూపాలని వినతి పత్రం ద్వారా కోరారు. అందులో ఉపాధ్యాయులకున్న బకాయిల చెల్లింపులకు వెంటనే చర్యలు చేపట్టాలని కోరారు. డైట్ లెక్చరర్స్ గా, జూనియర్ కళాశాల అధ్యాపకులుగా ప్రధానోపాధ్యాయులకు, స్కూల్ అసిస్టెంట్లకు పదోన్నతులు కల్పించాలని కోరారు. గత 20 సంవత్సరాల నుండి పరిష్కారానికి నోచని ఉమ్మడి సర్వీస్ రూల్స్ సమస్యను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని విన్నవించారు. ఉపాధ్యాయుల సమయాన్ని హరించి వేస్తున్న యాప్ ల భారాన్ని తగ్గించాలన్నారు. కేజీబీవీ, సమగ్ర శిక్షలో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తక్షణమే చర్చలు జరిపి పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు రాష్ట్ర క్రమశిక్షణ సంఘ చైర్మన్ కొండూరు శ్రీనివాసరాజు, అపుష్మ రాష్ట్ర ప్రెసిడెంట్ రమణారెడ్డి, ఏపీ ఎస్ ఆర్ టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# చల్లా రాజగోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



**ప్రొద్దుటూరు, జనవరి 3 (శ్రీచక్ర) :**

రాష్ట్ర బీసీ నాయకులు ప్రొద్దుటూరు కృష్ణాలయ కమిటీ చైర్మన్ షూటింగ్ కడప జిల్లా అధ్యక్షులు చల్లా రాజగోపాల్ యాదవ్ బుధవారం ఆయన కార్యాలయంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతీయ సంఘ సంస్కర్త ఉపాధ్యాయుని రచయిత్ర జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు నిర్వహించడం తనకు ఎంతగానో సంతోషాన్నిచ్చిందన్నారు భారతీయ సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే ఉపాధ్యాయుని రచయిత్రి ఆమె నిన్ను వర్గాల అభ్యున్నతికి కృషిచేసిన జ్యోతిరావు పూలే భార్య కులమత బేధాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమ స్వరూపిణి అని ఆయన కొనియాడారు ప్రతి ఉపాధ్యాయుడు ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు ఆమె ఆశయాలు చాలా గొప్పగా ఉంటాయని వివరించారు

# అవ్వా తాతల ముఖంలో చిరునవ్వులే ధ్యేయం..!

- ఎమ్మెల్యే ఎస్. రఘురామిరెడ్డి

**ప్రొద్దుటూరు, జనవరి 3 (శ్రీచక్ర) :**



నూతన సంవత్సర శుభాకాంక్షలతో అవ్వ తాతలకు, అక్క చెల్లెమ్మలకు ప్రేమతో వైయస్సార్ పింఛన్ కానుక రూ.3 వేలకు పెంచి వారి ముఖంలో చిరునవ్వు చూస్తున్నామని మైదుకూరు వైకాపా ఎమ్మెల్యే ఎస్. రఘురామిరెడ్డి పేర్కొన్నారు. బుధవారం స్థానిక మైదుకూరు మున్సిపాలిటీ లోని వినాయకనగర్ సచివాలయం పరిధిలోని14,15 వ వార్డ్ లలో పెన్షన్ దారుల ఇంటి ఇంటికి వెళ్లి 3000 రూపాయల పెన్షన్ ని వారికి అందచేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి మాట్లాడుతూ వైయస్సార్ పెన్షన్ కానుక వారోత్సవాలు సంక్రాంతి పండుగ ముందుగానే వచ్చిందని వైయస్సార్ పెన్షన్ కానుక కార్యక్రమం జిల్లా వ్యాప్తంగా పండుగ వాతావరణం లో ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతోందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ముందు 3648 కిలోమీటర్ల దీర్ఘ ప్రజా సంకల్ప యాత్రలో అవ్వ తాతల కష్టాలను దగ్గరుండి చూసి, కన్నీటి గాథలను స్వయంగా జరిగిందని అరకోరగా అంతంత మాత్రంగా బకాయిలతో గత ప్రభుత్వం ఇచ్చిన చాలీచాలని పెన్షన్లతో అవస్థలు పడుతూ కుటుంబాన్ని పోషించుకుంటూ కన్నీటితో కాలం వెళ్ళ తీసుకుంటూ వృద్ధాప్యంలో వృద్ధులు పడుతున్న కష్టాలను చూసి చెల్లించడం జరిగిందని గత ప్రభుత్వం అరకురా పెన్షన్ అందుకోవడానికి అపసోపాలు పడుతూ ఆత్మ అభిమానాన్ని సైతం చంపుకొని జన్మభూమి కమిటీ సభ్యుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ చెప్పులు అరిగేలా తిరగడం గమనించడం జరిగిందని లంచాలు వివక్షతతో కూడిన వ్యవస్థలో వృద్ధులు దివ్యాంగులు రోజుల తరబడి చెంతాడంత క్యూ లైన్ లలో పడ్డ కష్టాన్ని చూసి ప్రజల ఆర్తిని అర్థం జరిగిందని చేసుకోవడం అన్నారు. తన పాదయాత్రలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా 99 శాతం నెరవేర్చుకుంటూ పూర్తి జరిగిందని మన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మనసున్న ముఖ్యమంత్రి అని ఆశీర్వాదాలు, దీవెనలు అందించాలని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రతి పేద బడుగు బలహీన వర్గాల గడపకు వెళ్లి సూర్యుడు ఉదయించకనే తలుపు తట్టి పెన్షన్ అందించడం జరుగుతోందని, రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం దేశంలోని అన్ని రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకొని ఆ రాష్ట్రాలలో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేయడం జరుగుతోందని చెప్పారు. ముఖ్యంగా ప్రతి ఒక్కరూ చదువుకోవాలని, అలాగే తల్లిదండ్రులు వారి పిల్లలను చదివించుకోవాలని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో అనేక సంక్షేమ పథకాలు అమ్మఒడి, డ్వాక్రా రుణమాఫీ, చేయూత పథకాల ద్వారా పేదలను ఆర్థికంగా బలోపేతం చేయడం జరుగుతోందని అన్నారు. గత ప్రభుత్వంలో ఎన్నడూ ఈ విధంగా అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేద ప్రజలను ఆదుకోలేదని చెప్పారు. గత పాలకులు దిగిపోయే 6 నెలల ముందు ఇచ్చిన పెన్షన్ల సంఖ్య 39 లక్షలే అయితే నేడు వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం లో అందిస్తున్న పెన్షన్లు దాదాపు 87 లక్షలకు పై మాటేనని అన్నారు. ప్రభుత్వంపై ఆర్థిక భారం పడుతున్న, కరోనా కష్టాలు వెంటాడినప్పటికీ అవ్వ తాతలకు, అక్క చెల్లెమ్మలకు, దివ్యాంగులకు, దీర్ఘ వ్యాధిగ్రస్తులకు ముఖాల్లో ఆనందం చూడాలన్న తపనతో ఏటా రూ.19 వేల కోట్లు పెన్షన్ల ఖర్చు చిరునవ్వుతో ఈ ప్రభుత్వం అందించడం జరుగుతుందని అన్నారు. పెన్షన్లను క్రమంగా మూడు వేలకు వరకు పెంచుతామన్న మాటకు, ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ ఈ నూతన సంవత్సర శుభదినాన పెన్షన్ లో మరో రూ2750 పెంచుతూ నెలకు రూ. 3000 లుగా చేయడం జరిగిందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్ ఇవ్వడం జరుగుతోందని, ఒకవేళ పెన్షన్లు అందుకోవడంలో ఏమైన ఇబ్బందులు తలెత్తితే మీ గ్రామ, వార్డు వాల్లింటిరు లేదా గ్రామ వార్డు సచివాలయాన్ని సంప్రదించాలని వాళ్ల దగ్గర ఉండి మీ చేయి పట్టుకొని నడిపిస్తారని మీకు పెన్షన్ అందేలా అన్ని విధాల సహాయం చేస్తారని అన్నారు. వైకాపా నియోజకవర్గ సమన్వయకర్త శెట్టిపల్లె నాగిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం లో సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళుగా ముందుకు వెళ్తోందని అన్నారు. గత ప్రభుత్వం లో ఏనాడు ప్రజల సంక్షేమం చూడలేదని చెప్పారు. ఈ ప్రభుత్వం లో వాలంటరీ వ్యవస్థ ద్వారా ప్రతి గడపకు వెళ్లి తెల్లవారకనే తలుపు తట్టి పెన్షన్ అందిస్తున్న ప్రభుత్వం జగనన్న ప్రభుత్వం మని అన్నారు. జగనన్న ప్రభుత్వన్నీ ఆదరించి మరల ఈ ప్రభుత్వమే వచ్చేందుకు ఆశీర్వదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర శిక్ష ఉద్యోగస్తుల ధర్నాకు మద్దతు కాంగ్రెస్



**రాయచోటి, జనవరి 3 (శ్రీచక్ర) :**

సమగ్ర శిక్షణ ఉద్యోగస్తులు గత 20 రోజులుగా సమస్యలను వెంటనే తీర్చాలని ధర్నా చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం చాలా బాధాకరమని అన్నమయ్య జిల్లా డీసీసీ మైనార్టీ చైర్మన్ ఆడిటర్ మన్సూర్ అలీ ఖాన్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సమగ్ర శిక్షణ ఉద్యోగస్తుల కు రెగ్యులైజ్ చేసి వారి సమస్యలు ను తీర్చాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఆయన డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు యు.టి.ఎఫ్ టీచర్లు కూడా తమకు రావలసిన బకాయిలను వెంటనే చెల్లించాలని నిర్వహిస్తున్న ధర్నాకు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతును ప్రకటించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే యూ.టీ.ఎఫ్ టీచర్లకు సకాలంలో జీతాలు చెల్లించాలని అదేవిధంగా వారికి ఇవ్వవలసిన బుకాయీలను వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షుడు దర్బార్ భాష జిల్లా మైనార్టీ సెక్రెటరీ యహియా బాషా,జిల్లా మైనార్టీ ఉపాధ్యక్షుడు మొహమ్మద్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సమస్యలకు.. మండల స్థాయిలోనే పరిష్కారం...!

**జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు**



**చాపాడు, జనవరి 3 (శ్రీచక్ర) :**

స్థానిక సమస్యలకు మండల స్థాయిలోనే పరిష్కారం చూపాలనే ఉద్దేశంతో జగనన్న కు చెబుదాం అనే కార్యక్రమం నిర్వహించామని జిల్లా కలెక్టర్ వి. విజయరామరాజు పేర్కొన్నారు. బుధవారం దువ్వూరు ఎంపిడివో కార్యాలయంలో "జగనన్నకు చెబుదాం" మండల స్థాయి స్పందన కార్యక్రమం నిర్వహించారు. జేసీ గణేష్ కుమార్, ఎమ్మెల్యే రఘురామి రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ సలహాదారు ఇరగంరెడ్డి తిరుపాల్ రెడ్డి, జమ్మలమడుగు ఆర్డీవో శ్రీనివాసులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ స్థాయిలోని సమస్యలను.. మండల స్థాయిలోనే అర్జీదారుడు సంతృప్తి చెందేలా పరిష్కారం చూపాలని.. జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు అధికారులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం మేరకు గ్రామ స్థాయి సమస్యలు మండల స్థాయిలోనే త్వరితగతిన పరిష్కారం అయ్యేలా మండల స్థాయి అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. జిల్లా కేంద్రానికి రాలేని వారి సమస్యలను స్థానికంగానే పరిష్కరించే దిశగా మండల స్థాయిలో ప్రతి బుధ, శుక్ర వారాల్లో ఒక్కొక్క రోజు ఒక్కో మండలంలో "జగనన్నకు చెబుదాం" స్పందన కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రధాన్యతతో నిర్వహిస్తోందన్నారు. ప్రజల సమస్యలకు మెరుగైన, వేగవంతమైన పరిష్కారం అందించే దిశగా ప్రభుత్వం "జగనన్నకు చెబుదాం" కార్యక్రమాన్ని అమలు చేస్తోందన్నారు. అర్హతలు ఉండి ప్రభుత్వ పథకాలు అందుకోలేని వారు వెంటనే వారి పరిధిలోని సచివాలయాల్లో దరఖాస్తులు సమర్పించి ప్రభుత్వ పథకాల లబ్ది పొందాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఎమ్మెల్యే రఘురామిరెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అమలు చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి మేరువ కృష్ణయ్య, ఎంపీపీ కానాల జయచంద్రా రెడ్డి, పట్టణ, మండల ప్రజా ప్రతినిధులు, అధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికులు సమస్యలపై ప్రభుత్వం నిమ్మకం నీరెత్తినట్లు వ్యవహరిస్తుంది






**భీమవరం, జనవరి3 (శ్రీచక్ర) :**

మున్సిపల్ కార్మికుల పట్ల చర్చల పేరుతో జగన్ ప్రభుత్వం కాలయాపన చేయటం ద్వారా తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని సిఐటియు హెచ్చరించింది. బుధవారం నాడు మున్సిపల్ ఆఫీస్ వద్ద నుండి ప్రదర్శనగా బయలుదేరి అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరసన ధర్నా నిర్వహించారు ఈ ధర్నాను ఉద్దేశించి జేఏసీ నాయకులు ఎస్కే నాగూరు జి నాని మాట్లాడారు. మున్సిపల్ కార్మికులు సమ్మెలోకి దిగి తొమ్మిది రోజులు గడుస్తున్నా ప్రభుత్వం నిమ్మకం నేరెత్తినట్లు వ్యవహరిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు రోజు ప్రజల సేవలు చేస్తున్నాం మున్సిపల్ కార్మికుల పట్ల ప్రభుత్వం మొండి వైఖరి విన్నాడాలని కోరారు కనీస వేతనం 26,000 అమలు చేయాలని ఇంజనీరింగ్ సెక్షన్ కార్మికులకు కనీస యాత్రను అమలు చేయాలని కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులకు పర్మిట్ చేయాలని డిమాండ్ చేశారు ప్రభుత్వం కార్మికుల సమస్యలు పరిష్కారానికి దిగరాన్ని పక్షంలో అత్యవసర సేవలు కూడా నిలిపివేస్తామని హెచ్చరించారు వెంటనే ప్రభుత్వం స్పందించి కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు ఈ ధర్నాలో జెఏసి నాయకులు బంగారు వరలక్ష్మి నిమ్మకాయలు ధనలక్ష్మి బంగారు కామాక్షి ఎన్ విశ్వనాథం నేలాపు అప్పన్న కె నాగేశ్వరరావు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ నుంచి ఎర్రన్న కొట్టాల వాసులు వైసీపీలో 300 కుటుంబాలు చేరిక



- ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి

**ప్రొద్దుటూరు, జనవరి 3 (శ్రీచక్ర) :**

మున్సిపాలిటీ పరిధిలోని ఆరో వార్డుకు చెందిన గడ్డం నరసింహులు గతంలో బిజెపి పార్టీ నుండి కౌన్సిలర్ గా పోటీ చేశారు. కొంతకాలంగా బీజేపీని కొంటున్నారు అయితే ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి పనులు సంక్షేమ, పథకాలు చూసి జగన్మోహన్ రెడ్డి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అని కులమతాలకు పార్టీలకు అతీతంగా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేస్తున్నారని అది చూసిన గడ్డం నరసింహులు తన అనుచరులతో 300 కుటుంబాలతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఎమ్మెల్యే రాచమల్లు ఆధ్వర్యంలో బుధవారం ఎర్రన్నకోటలోని బిజెపి కార్యకర్తలు ఆయన అనుచరులతో పార్టీలో చేరారు అనంతరం ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి వైసిపి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు ఈ సందర్భంగా గడ్డం నరసింహులు మాట్లాడుతూ ప్రొద్దుటూరు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి, ప్రొద్దుటూరులో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తూ 41 వార్డులలో ఎక్కడ ఏ విధమైనటువంటి సమస్యలు లేకుండా రోడ్లు డ్రైనేజీలు మురికి కాలువలు త్రాగునీరు ప్రొద్దుటూరు పట్టణాన్ని సుందరీ కారణంగా తీర్చిదిద్దుతున్నారని కార్యకర్తలకు అండగా నిలిచి ఏ కష్టం వచ్చినా కుటుంబంలో పెద్ద అన్నల నేనున్నానంటూ ముందు ఉన్నాడని ఎవరికి కష్టం వచ్చినా తనకే కష్టం వచ్చిందని భావించి కార్యకర్తలను తన సొంత తమ్ముడు లాగా చూసుకుంటున్నారని ఆయన చేస్తున్న మంచి పనులు ఆశయాలు తనకు ఎంతగానో నచ్చాయని అందుకే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు రాబోవు ఎన్నికల్లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని ప్రొద్దుటూరు ఎమ్మెల్యే రాచమల్ల శివప్రసాద్ రెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించుకోవాలని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, రాయలసీమ పోలీస్ కంప్లైంట్ అథారిటీ సభ్యులు కాకర్ల నాగశేషారెడ్డి, ఆరో వార్డు కౌన్సిలర్ జయంతి, కౌన్సిలర్ వరికూటి ఓబులరెడ్డి, 6 వార్డు ఇంచార్జ్ సురేష్ యాదవ్, ఆరో వార్డు వైసిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## తొలి మహిళా అధ్యాపకురాలు సావిత్రిబాయి పూలే

- ఆర్‌కేఆర్ ఇంజనీరింగ్ కళాశాల ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ పి భువనేశ్వర్




**భీమవరం, జనవరి3 (శ్రీచక్ర) :**

మహిళా విద్య కోసం జీవితమంతా త్యాగం చేసిన ఆదర్శ మహిళ సావిత్రిబాయి పూలే అని కాళ్ల మండలం విద్యాశాఖ అధికారి జి కనకరాజు అన్నారు. కాళ్ల మండలం కోపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భీమవరం ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాల ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్ణయించారు. కార్యక్రమానికి ఎస్ ఆర్ కే ఆర్ ఇంజనీరింగ్ కళాశాల ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ పి భువనేశ్వర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ పి భువనేశ్వరి మాట్లాడుతూ తొలి మహిళా అధ్యాపకురాలు సావిత్రిబాయి పూలే అన్నారు. ఆమె పాఠాలు బోధించడమే కాకుండా ఎన్నో పాఠశాలలు ఏర్పాటు చేసి మహిళలను విజ్ఞానవంతులుగా తీర్చిదిద్దించిన సంఘసంస్కర్త అని పేర్కొన్నారు. కోపల్లె హైస్కూల్ ప్రధానోపాధ్యాయు రాలు కే నిర్మలాదేవి మాట్లాడుతూ సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే కనీస వసతులు లేని రోజుల్లో మారుమూల ప్రాంతాలకు వెళ్లి మహిళా విద్య కోసం జీవితమంతా త్యాగం చేసిన సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే అని పేర్కొన్నారు. అందువల్లే భారత ప్రభుత్వం సావిత్రిబాయి పూలే జన్మ దినోత్సవాన్ని మహిళా అధ్యాపకులు దినోత్సవం గా కూడా పేర్కొన్నారని ఆమె చెప్పారు. ఈ సందర్భంగా అధ్యాపకులు విద్యార్థులు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉన్నత పాఠశాల బిఈడి అసిస్టెంట్ కే సుబ్బరాజు, అధ్యాపక బంధం పాల్గొన్నారు.

## రానున్న ఎన్నికల్లో మాడిమాండ్ల హామీ మేరకే మా మద్దత్తు

**మెజార్టీ బిసిలకు సామాజిక న్యాయం అందని ద్రాక్షే**

**సావిత్రిబాయిపూలే జయంతి వేడుకల్లో మైనార్టీ బిసి నేతలు**



**రామచంద్రపురం, జనవరి3 (శ్రీచక్ర) :**

రానున్న ఎన్నికల్లో మాడిమాండ్ల హామీ మేరకు మామద్దత్తు ఉంటుందని ,నియోజకవర్గంలో మెజార్టీ బిసిలకు సామాజిక న్యాయం అందని ద్రాక్షలా ఉందని ఇక్కడ బిసీలంటే ఒకే కులమన్న బావనతో మైనార్టీ బిసిలు వివక్షతకు గురౌతున్నారని పలువురు మైనార్టీ బిసి నేతలు తమ అభిప్రాయాన్ని వక్తం చేసారు. ఈమేరకు బుధవారం సావిత్రి బాయిపూలే జయంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. నిమ్న వర్గాల అభ్యున్నతి కోసం అలుపెరగని పోరాటం చేసి.మహిళా విద్యాభివృద్ధికి ఎనలేని కృషిచేసిన సామాజిక కార్యకర్త రచయిత్రి సావిత్రీబాయి పూలే అని ,నియోజకవర్గం మైనార్టీ బీసీ సంఘం నాయకుడు యాట్ల నాగేశ్వరరావు అన్నారు. సావిత్రీబాయి పూలే 193 వ జయంతి సందర్భగా ద్రాక్షారామ మసీద్ సెంటర్ లో ఉన్న పూలే దంపతులు విగ్రహాలు కు సంఘం నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం కేక్ కటింగ్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ నియోజకవర్గం లో 24 బీసీ కులాలు కు పైగా ఉన్నప్పటికీ 23 బీసీ కులాలకు సామాజిక న్యాయం జరగలేదని.బీసీ అంటే ఒక కులం కాదని నియోజకవర్గంలో మైనార్టీ బీసీలు ఓటు బ్యాంక్ 50 వేలుకు పైగా ఉందని.కానీ ఎన్నికలు ముందు అందరూ బీసీ లు అని చెప్పి ఎన్నికలు అయిన తర్వాత పార్టీ పదవులుగానీ ,కార్పొరేషన్ పదవులుగానీ,నామినేటెడ్ పదవులు అన్నియూ ఒకే ఒక్క బీసీ కులానికి మాత్రం ఇచ్చుకొని మైనార్టీ బీసీ లును ఓటు బ్యాంకు గానే వాడుకొని వదిలేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.నియోజకవర్గం లో తామంతా కలిసి కట్టుగా ఉన్నామని రాబోయే ఎన్నికల్లో ఎన్ని పార్టీలు పోటీ చేసినా కీలకం ఓట్లు మావే అని తెలిపారు.రాబోతున్న ఎన్నికల నాటికి తామంతా ఒకే మాట,ఒకే బాటగా ఉంటామని.ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్ధులు ఎవరైతే ఉన్నారో వారు మా సంఘం యెక్క డిమాండ్లను నెరవేరుస్తామని హామీ ఇస్తారో వారికి మా మద్దతు ఇచ్చేందుకు సంఘం ఆమోదంతో నిర్ణయం తీసుకుంటామని.లేని యెడల మా సంఘం లో ఒక అభ్యర్ధిని ఎన్నుకొని రాబోతున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థి గా నిలబెట్టి నియోజకవర్గం లో ఉన్న అన్ని సామాజిక వర్గాలు మద్దతు తో ముందుకు వెళ్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వీరభద్రరావు, విజయ్ కుమార్, రామకృష్ణ, సుబ్బారావు, అప్పారావు,గంగాధర్, రత్నరాజు, శ్రీనివాస్, సత్తిబాబు, బద్రీనాథ్, శ్రీనివాస్, శంకరం, భీమ శంకర, సత్య ప్రకాష్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర సదస్సుకు వెళ్ళిన సర్పంచ్‌లు..!



**ప్రొద్దుటూరు, జనవరి 3 (శ్రీచక్ర) :**

గుంటూరు జిల్లా మంగళగిరి తెదేపా ప్రధాన కార్యాలయం ఆవరణలో ఆంధ్రప్రదేశ్ సర్పంచ్ ల సంఘం రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ వారి ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్ర సదస్సుకు చాపాడు మండలం నుంచి సర్పంచ్ లు హాజరయ్యారు. బుధవారం తెదేపా జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ముఖ్య అతిథిగా పాల్గొన్న సమావేశంలో పంచాయతీ తోనే ప్రగతి, గ్రామాల అభివృద్ధికై సర్పంచ్ ల సమర శంఖారావం రాష్ట్ర సదస్సులో పాల్గొన్న బద్రిపల్లె సర్పంచ్ భర్త గుత్తి వీర నారాయణ యాదవ్,మల్లేపల్లె సర్పంచ్ భర్త చిలమల నారాయణ,భూమాయపల్లె సర్పంచ్ వెంకట సుబ్బయ్య,శివపురం సర్పంచ్,కొండా భాస్కర్ రెడ్డి లు హాజరయ్యారు.రాష్ట్ర సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు ఆలపాటి రాజేంద్రప్రసాద్ తో సభా వేదికవద్ద పలు అంశాలపై చర్చించారు. ప్రభుత్వం మొద్దు నిద్ర విడనాడాలంటే ఉద్యమం చేయక తప్పదని రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. ఎంతటి ఉద్యమానికైనా తాము సిద్ధంగా ఉన్నామని సర్పంచ్ లు పేర్కొన్నారు.

## పాందువ్వ గ్రామంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



**భీమవరం, జనవరి3 (శ్రీచక్ర) :**

పాందువ గ్రామంలో కెవిపిఎస్ ఆధ్వర్యంలో బుధవారం సావిత్రిబాయి పూలే చిత్రపటానికి నివాళులు అర్పించడం జరిగింది మను ధర్మాన్ని ఉల్లంఘించి అక్షర దీపాన్ని వెలిగించి ఆడపిల్లల చదువుల కోసం నిరంతరం పాటుపడిన మహిళ చైతన్య మూర్తి మహిళల హక్కుల కోసం మహిళా చైతన్య మూర్తి సంఘ బహిష్కృతులైన తల్లి పిల్లల కోసం శరణాలయాలు స్థాపించి అస్పృశ్యుల కోసం మంచినీటి చెరువు ఏర్పాటు భారతదేశ మొట్టమొదట ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే కి జోహార్ జోహార్ కెవిపిఎస్ మండల కార్యదర్శి మాదాసి గోపి మాట్లాడారు ఈ కార్యక్రమంలో దేవ బత్తుల దుర్గాప్రసాద్ కుమార్ ఇజ్రాయిల్ ఆటో యూనియన్ ప్రెసిడెంట్ ఎం దేవదాస్ ఎం మనేంద్ర వీధి రమణ ఎమ్ మహాదేవి చరణ్ ఎం మహిధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇదేం బాగోతం..

- పోలవరం నిర్వాసితుల బతుకులతో అధికారులు చెలగాటం
- పరిహారం విలువ తెలపకుండా సంతకాల సేకరణ
- సంతకాల సేకరణ పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న నిర్వాసితులు



**చింతూరు, జనవరి3 (శ్రీచక్ర) :**

పోలవరం నిర్వాసితుల జీవితాలతో ప్రభుత్వాలు, అధికారులు ఆటలాడుకుంటున్నారు.పోలవరం ప్రాజెక్టు వలన నిర్వాసితులు తమ బతుకులు ప్రశ్నార్థకంగా మారుతున్నాయని తెలిసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సస్యశ్యామలంగా ఉండడం కోసం నిర్వాసితులు వారి జీవితాలను త్యాగం చేశారు.ఇటువంటి త్యాగధనులకు పరిహారం, పునరావాసం న్యాయంగా ఇవ్వకుండా ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయి.గృహ నిర్మాణాల విలువ అంచనా ప్రక్రియ అసంబద్ధంగా, అశాస్త్రీయంగా జరిగిందని చింతూరు పోలవరం నిర్వాసితులు ఆరోపిస్తున్నారు.పోలవరం గ్రామసభలు జరుగుతున్న సమయంలో పరిహారం, పునరవాసం విషయాలపై తమకు అండగా ఉండాల్సిన ప్రజాప్రతినిధులు,రాజకీయ నాయకులు పత్తా లేకుండా పారిపోయారని నిర్వాసితులు ఎద్దేవా చేస్తున్నారు.పరిహారం విలువ తెలుపకుండా గ్రామసభలు ఏర్పాటు చేసి నిర్వాసితులతో సంతకాల సేకరణ ఏ విధంగా తీసుకుంటారు అని పలువురు ప్రశ్నిస్తున్నారు.అడిగే వారు లేరని భూసేకరణ అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.గృహ నిర్మాణ అంచనా విలువ భూసేకరణ శాఖ అందించే పరిహారం విలువ తెలియకుండా ఫామ్ సి,అవార్డు విచారణ నివేదిక, భూమి అప్పగింత పత్రాల పై అధికారులు సంతకాలు పెట్టించుకోవడంపై పలువురు మండిపడుతున్నారు.ఈ పత్రాలపై ఈ విధంగా నిర్వాసితులు సంతకాలు పెడితే ప్రభుత్వం ఎంతైతే పరిహారం అందిస్తుందో అంతే తీసుకోవాల్సిన పరిస్థితి వస్తుందని తెలుస్తుంది.ఈ సంతకాల సేకరణ వలన గృహ నిర్మాణాల పై దక్కాల్సిన ఖచ్చితమైన నష్టపరిహారం అందక,ప్రభావిత కుటుంబాలు ఇబ్బందిపడిన భూసేకరణ పై పూర్తి నగదు చెల్లించేసామంటూ ప్రభుత్వం చెబుతుందని తెలుస్తుంది. దీంతో న్యాయ పరంగా కూడా ఎటువంటి రక్షణ ఉండదని పలువురు అభిప్రాయపడుతున్నారు.ఈ గ్రామసభలలో యాజమాన్య హక్కు ఆధారాల పత్రాలను మాత్రమే అధికారులకు సమర్పించాలని లేదంటే పరిహారం పై భవిష్యత్తులో నిర్వాసితులు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని పలువురు చెబుతున్నారు.

# అంగన్‌వాడీల నిరసనలతో హోరెత్తిన భీమవరం

- పోలీసు నిర్బంధాన్ని ఎదిరించి సభ జరిపిన అంగన్వాడీలు
- అరెస్టులను వ్యతిరేకిస్తూ, అరెస్టు చేసిన నాయకులను విడుదల చేయాలని ప్రకాశం చౌక్ లో నడిరోడ్డుపై బైఠాయింపు

**భీమవరం, జనవరి3 (శ్రీచక్ర) :**

అంగన్వాడీలు గత 22 రోజులుగా చేస్తున్న సమ్మెలో భాగంగా ప్రభుత్వ అబద్ధపు ప్రకటనలను నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఇచ్చిన పిలుపులో భాగంగా భీమవరంలో బుధవారం నిరసన సభ నిర్వహించారు. నిరసన సభకు పర్మిషన్ తీసుకుని అన్ని ఏర్పాట్లు చేసుకున్నప్పటికీ తెల్లవారుజాము నుంచి సిఐటియు, అంగన్వాడీ లీడర్స్ను అరెస్టులు చేసి స్టేషన్లకు తరలించడంపై అంగన్వాడీలు కన్నెర్ర చేశారు. భీమవరం పాత బస్టాండ్ సెంటర్లో దిగిన వారిని దిగినట్లే అరెస్టులు చేయడం, తనిఖీలు చేయడం, బెదిరించడం వంటి చర్యలకు పూనుకోవడంతో అంగన్వాడీలు అందరూ ఏకమై ఒకేసారి ప్రకాశం చౌక్లో రోడ్డుపైకి వచ్చి బైఠాయించారు. పోలీసులు ఎంత ప్రయత్నించినా పట్టిన పట్టు విడవకుండా ఏమైనా చేసుకోండి అంటూ జగన్ మోహన్ రెడ్డి మాట తప్పాడు, భీమవరంలో పోలీసులు కూడా మాట తప్పారు పర్మిషన్ ఇచ్చి శాంతియుతంగా జరుపుకోవాలని అనుకున్న సభను అడ్డుకోవడం అన్యాయమని నినదించారు. ఇక్కడ నుంచి లేవాలంటే ముందు అరెస్టు చేసిన నాయకుల్ని విడుదల చేయండి అని పెద్ద ఎత్తున నినదించారు. చివరికి అరెస్టు చేసిన నాయకుల్ని వదిలిపెట్టి మునిసిపల్ ఆఫీసు వరకు ఊరేగింపు చేసి ప్రదర్శన జరుపుకోవడానికి పోలీసు అనుమతి ఇవ్వడంతో మున్సిపల్ ఆఫీస్ వద్ద సభ నిర్వహించారు. ఈ సభకు అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కే ఝాన్సీ లక్ష్మి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె రాజా రామ్మోహన్ రాయ్ మాట్లాడుతూ పోలీసు నిర్బంధం అన్యాయమని శాంతియుతంగా సభ జరుపుకోవడానికి వచ్చిన అంగన్వాడీ మహిళలపై అరెస్టులు పర్వం ప్రారంభించడం చాలా అన్యాయమని అన్నారు. ఒక ప్రక్క ప్రభుత్వం అబద్ధపు మాటలు తో అంగన్వాడీలను మోసగించిందని మరోపక్క అధికారులు భయోత్పాతం సృష్టిస్తూ డ్యూటీలలో జాయిన్ అవ్వాలని లేకపోతే తొలగిస్తామని బెదిరింపులకు దిగుతున్నారని ఈ దశలో పోలీసులు సభ జరుపుకోవడానికి కూడా పరిమిషన్ ఇచ్చినట్టే ఇచ్చి అరెస్టులు చేయడం అత్యంత దారుణమైన విషయమని అన్నారు. కంచే చేను మేసే విధంగా పాలకులు తీరు ఉందన్నారు. పక్క రాష్ట్రం కంటే వెయ్యి రూపాయలు అదనంగా ఇస్తానని జగన్మోహన్ రెడ్డి గారు ఇచ్చిన వాగ్దానాన్ని అమలు చేయమనడం అంగన్వాడీలు చేసిన నేరమా అంటూ ప్రశ్నించారు. నాలుగున్నర ఏళ్ల కాలంలో అంగన్వాడీ సమస్యలపై దప దఫాలుగా ఆందోళన చేస్తూ ప్రభుత్వానికి అనేక వినతి పత్రాలు ఇచ్చారని అనేక రూపాలలో తెలియజేశారని అయినప్పటికీ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా ప్రభుత్వం పట్టించుకోలేదని అన్నారు. చివరికి సమ్మెబాట పడితే శాంతియుతంగా సమ్మెను పరిష్కరించాల్సింది పోయి తాళాలు బద్దలు కొట్టి రౌడీలను ఉసుగొలిపి అంగన్వాడీలను బెదిరించడం మరింత దారుణమని అన్నారు. ప్రభుత్వ వ్యవహారం సభ్య సమాజం ముక్కున వేలేసుకునే విధంగా ఉందని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వేతనాలను పెంచి, గ్రాడ్యుటీని అమలుచేసి అంగన్వాడీల కేంద్రాలను బలోపేతం చేసే ప్రయత్నం చేయాలని లేని పక్షంలో ఉద్యమం కడవరకు కొనసాగుతుందని హెచ్చరించారు. యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి జి గోపి మూర్తి మాట్లాడుతూ అంగన్వాడి ల సమ్మె రాష్ట్రంలో అనేక మందికి ఆదర్శంగా నిలిచిందని, అంగనవాడి సమ్మె స్ఫూర్తితో అనేకమంది సమ్మెబాట పడుతున్నారని మీ సమస్యలు పరిష్కారం అయ్యేవరకు పోరాటం కొనసాగించాలని ఆ పోరాటానికి సంపూర్ణ మద్దతును యుటిఎఫ్ అందిస్తుందని తెలియజేశారు. అంగన్వాడీల పోరాటానికి ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కం శెట్టి సత్యనారాయణ, కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కార్యదర్శి కే క్రాంతి బాబు, అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా నాయకురాలు సరోజిని, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎం రామాంజనేయులు అంగన్వాడీల ఉద్యమానికి సంఘీభావం తెలియజేస్తూ మాట్లాడారు. పాలకుల నయవంచన కారణంగా ఇంత మంది మహిళలు రోడ్డు మీదకు వచ్చి పోలీసు నిర్బంధాన్ని ఎదుర్కొంటూ ఉద్యమాల్లో పాల్గొనడం ప్రభుత్వానికి కనువిప్పు కలగాలని అన్నారు. రాష్ట్రంలో ఉన్న మేధావులు తోపాటు ప్రజాసంఘాలు, సాధారణ ప్రజలు కూడా అంగనవాడి సమ్మెకు మద్దతు ఇవ్వడం ప్రభుత్వానికి కనిపించడం లేదా అని ప్రశ్నించారు. ప్రజలను అణిచివేసి పరిపాలన సాగించిన ఎంతోమంది నాయకులు కాలగర్భంలో కలిసిపోయారని ఆ పరిస్థితి నేటి ప్రభుత్వానికి కూడా దాపురించ నున్నదని అన్నారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు జెఎన్వి గోపాలం, ఏ అజయ్ కుమారి, ఎస్ఎఫ్ఐ నాయకులు ప్రసాద్ మాట్లాడుతూ అంగన్వాడీల పోరాటం కేవలం జీతనాతాల కోసమే కాదని ఎస్సీ, ఎస్టీ, బీసీ, పేద తల్లులకు, బాలింతలకు, పిల్లలకు ఉపయోగపడే కేంద్రాలను మెరుగుపరచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ సమ్మెబాట పట్టారని అన్నారు. ప్రభుత్వం ఎన్ని నోటీసులు ఇచ్చిన ఎంత నిర్బంధించిన సమస్యలు పరిష్కరించే వరకు కేంద్రాలకు వెళ్ళేది లేదని పెద్ద ఎత్తున నినదించారు. ఈ కార్యక్రమానికి సిఐటియు జిల్లా నాయకులు వాసుదేవరావు, తెలగం శెట్టి సత్యనారాయణ, ఎం త్రిమూర్తులు, ఎస్ రంగారావు, పివి ప్రతాప్, ఎస్ వెంకటేశ్వరరావు, మండా సూరిబాబు అంగన్వాడీ యూనియన్ నాయకులు ఎండి హసీనా ఉషారాణి, కే తులసి, దీన, విజయలక్ష్మి, చైతన్య, పెద్దింట్లు తదితరులు నాయకత్వం వహించారు.







# బొడ్డుగూడెం ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజన్







- 39 మంది విద్యార్థినులు అస్వస్థత
- విద్యార్థినుల ఆరోగ్య పరిస్థితిని సమీక్షించిన ఐటిడిఏ పిఓ కావూరి చైతన్య
- 15 మంది విద్యార్థినులు డిశ్చార్జ్,అబ్జర్వేషన్ లో 24 మంది విద్యార్థినులు

**చింతూరు, జనవరి3 (శ్రీచక్ర) :**

బొడ్డుగూడెం బాలికల ఆశ్రమ పాఠశాలలో మంగళవారం రాత్రి భోజనం చేసిన విద్యార్థినులలో 39 మంది విద్యార్థినులు అస్వస్థతకు గురయ్యారు.భోజనం చేసిన పిదప విద్యార్థినులు కడుపునొప్పి,వాంతులతో తీవ్రంగా ఇబ్బందికి గురయ్యారు.తెలిసిన వివరాల ప్రకారం బొడ్డుగూడెం ఆశ్రమ పాఠశాల విద్యార్థినులు మంగళవారం రాత్రి చికెన్ తో భోజనం చేశారు.భోజనం అయిన కొద్ది సమయానికి విద్యార్థినులు కడుపునొప్పి, వాంతులు వచ్చి అస్వస్థతకు గురయ్యారు.అనారోగ్యానికి గురైన విద్యార్థినులను ముందుగా ఏడుగురాళ్లపల్లి ప్రాథమిక వైద్య కేంద్రానికి తరలించి ప్రాథమిక వైద్యం అందించారు.మెరుగైన వైద్యం కోసం విద్యార్థినులను ఏడుగురాళ్లపల్లి ప్రాథమిక వైద్య కేంద్రం నుండి చింతూరు ఏరియా వైద్యశాలకు తరలించడం జరిగింది.విద్యార్థినుల అస్వస్థత గురించి తెలుసుకున్న ఐటీడీఏ పీఓ కావూరి చైతన్య హుటాహుటిన వైద్యశాలకు వెళ్లి విద్యార్థినుల ఆరోగ్యం పై వైద్యులను అడిగి తెలుసుకున్నారు.విద్యార్థినులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు.అడిషనల్ డిఎం అండ్ హెచ్ ఓ పుల్లయ్య,చింతూరు ఏరియా వైద్యశాల వైద్యులు కోటిరెడ్డి అస్వస్థతకు గురైన విద్యార్థినులకు మెరుగైన వైద్యం అందించి విద్యార్థినులకు ఎటువంటి హాని జరగకుండా చర్యలు తీసుకోవడం జరిగింది.బుధవారం మధ్యాహ్నం 15 మంది విద్యార్థినులను డిశ్చార్జ్ చేసినట్లు,మరో 24 మంది విద్యార్థినులను వైద్యుల పర్యవేక్షణలో ఉంచి మెరుగైన వైద్యం అందిస్తున్నట్లు వైద్యులు పుల్లయ్య తెలిపారు.మిగతా విద్యార్థినుల పరిస్థితి మెరుగ్గానే ఉందని గురువారం వారిని సైతం డిశ్చార్జ్ చేస్తామని అడిషనల్ డిఎం అండ్ హెచ్ ఓ పుల్లయ్య తెలిపారు.విద్యార్థినుల అస్వస్థకు గల కారణాలు తెలుసుకునేందుకు డిడి జాన్ రాజ్ బుధవారం బొడ్డుగూడెం ఆశ్రమం పాఠశాలను సందర్శించారు.ఫుడ్ పాయిజన్ కు గల కారణాలను ఆరా తీశారు.విద్యార్థినుల అస్వస్థకు గల కారణాలను కనుక్కొని ఐటిడీఏ పీఓ కావూరి చైతన్యకు నివేదిక ఇవ్వనున్నట్లు తెలిపారు. విద్యార్థినుల అస్వస్థత పై నివేదిక అందిన తర్వాత దానికి సంబంధించిన వారిపై ఐటిడిఏ పిఓ కావూరి చైతన్య చర్యలు తీసుకోనున్నట్లు తెలుస్తోంది. విద్యార్థినులకు ఎటువంటి ప్రాణహాని కలగకపోవడంతో విద్యార్థినుల తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకున్నారు.ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థినుల తల్లిదండ్రులు అధికారులను కోరుతున్నారు.



# రాము స్వీట్స్ ఆధ్వర్యంలో నిరుపేదలకు కేకులు పంపిణీ

- సేవా తత్పరుడు కొమ్మన శ్రీనివాస్ కు గౌరవ సత్కారం







**భీమవరం, జనవరి3 (శ్రీచక్ర) :**

నిరుపేదలకు నిర్భాగ్యులకు అనాధలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ కేజీ 2 కేజీ ల కేకులను పంపిణీ కార్యక్రమం భీమవరం రాము స్వీట్స్ అధినేత యాతం శివన్నారాయణ ఆధ్వర్యంలో సేవా తత్పరుడు కొమ్మన శ్రీనివాస్ నేతృత్వంలో సుమారు 150 కి కేజీ 2 కేజీ ల కేక్ లు పంపిణీ చేయడం అభినందనీయమని భీమవరం ఇందిరమ్మ కాలనీ ఇంచార్జ్ భీమవరం పట్టణ రజక సంఘం అధ్యక్షుడు చింతాడ శ్రీనివాస్ శ్రీమతి నాగలక్ష్మి లు అన్నారు . పశ్చిమగోదావరి జిల్లా భీమవరం పట్టణంలో 12 వార్డ్ ఇందిరమ్మ కాలనీలో నిరుపేదలకు భీమవరం రాము స్వీట్స్ ఆధ్వర్యంలో సేవా తత్పరుడు కొమ్మన శ్రీనివాసరావు నేతృత్వంలో స్థానిక ఫైర్ ఆఫీస్ సెంటర్, 18 వ వార్డు పేరంటాల చెరువు గట్టు వద్ద, 12వ వార్డు ఇంద్రమ్మ కాలనీలో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ కేకులు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంద్రమ్మ కాలనీవాసులు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ మాలాంటి నిరుపేదలకు కేకులు పంపిణీ చేస్తున్న కొమ్మన శ్రీనివాస్ అభినందనీయుడు ఆయనకు మహిళలంతా కలిసి గౌరవ సత్కారం అందించి ఆయను అభినందించారు. ఈ సందర్భంగా రాము స్వీట్స్ అధినేత యాతం శివన్నారాయణ కు నూతన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వంచిన నాని, ఇంద్రమ్మ కాలనీవాసులు పాల్గొన్నారు.

# దారపనేని సౌజన్యంతో ఏలూరి దీక్షదారులకు భిక్ష



**కనిగిరి, జనవరి 3(శ్రీచక్ర) :**

కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలో వెలసి ఉన్న శ్రీ శ్రీ శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవస్థానంలో బుధవారము కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ సౌజన్యంతో సోదరులు విజయవాడ కీర్తి ఆటో ఫైనాన్స్ అధినేత ఏలూరి విజయ చంద్రబాబు ధర్మపత్ని సావిత్రి, కుమార్తె వెంకట కీర్తి ల ఆర్థిక సహాయంతో మాలలు ధరించిన స్వాములకు అన్నదాన ప్రసాద వితరణ చేశారు. గత ఎనిమిది సంవత్సరముల నుండి శాశ్వత అన్నదానంలో భాగంగా ఏలూరు విజయ చంద్రబాబు ఆర్థిక సహాయంతో ప్రతి సంవత్సరము అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని దేవస్థానం అధ్యక్షులు గుత్తి వెంకటరాజా, కావిటి వెంకటసుబ్బయ్య లు తెలిపారు. అన్నపూర్ణాదేవికి పూజా అనంతరం ఏలూరి విజయ చంద్రబాబు ప్రతినిధిగా పచ్చావా వెంగయ్యకు, దేవస్థానం చైర్మన్లు గుత్తి వెంకటరాజా, కావిటి వెంకటసుబ్బయ్య, వాయినేని వైట్ మాల్యాద్రి, అయ్యప్ప స్వాములు పూలమాలతో సన్మానించి స్వామి వారి చిత్రపటం, తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# డాక్టర్ జయప్రకాశ్ సాయికి అభినందనలు తెలిపిన దారపనేని

**కనిగిరి, జనవరి 3(శ్రీచక్ర) :**



ఆంధ్ర రాష్ట్ర స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ అడ్వైజర్, తిరుమల తిరుపతి దేవస్థాన స్వచ్ఛ్ ఆంధ్ర అడ్వైజర్ డాక్టర్ జయప్రకాశ్ సాయి దిగ్విజయంగా రెండు సంవత్సరాలు పదవీకాలం పూర్తి చేసుకున్న సందర్భంగా కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ బుధవారం అమరావతిలోని డాక్టర్ జయప్రకాష్ సాయి క్యాంపు కార్యాలయంలో కలిసి పుష్పగుచ్ఛంతో అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా దారపనేని మాట్లాడుతూ స్వచ్ఛంధ్ర అడ్వైజర్గా ఆ పదవికి వన్నెతెచ్చారని, రాష్ట్ర ప్రభుత్వం చే ప్రశంసలు అందుకున్నారని,భవిష్యత్తులో ఇంకా ఎన్నో ఉన్నత పదవులను అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని డాక్టర్ జయప్రకాశ్ సాయి కి దారపనేని చంద్రశేఖర్ తెలిపారు.

# జలదంకి మండలం రైతాంగానికి నీటి విడుదలకి గ్రీన్ సిగ్నల్

- రేపటి నుండి కావలి కాలువ కి సోమశిల జలాలు విడుదల



**జలదంకి, జనవరి 3(శ్రీచక్ర) :**

పట్టు పడితే వదలని విక్రమార్కుడు... తమ జలదంకి మండలం రైతాంగం కొరకు పదేపదే ముఖ్యమంత్రి జగనన్న కి మంత్రులకి విన్నవించి అధికారులపై ఒత్తిడి తెచ్చి జలదంకి మండలం రైతాంగం కి సోమశిల జలాలను సాధించిన మగధీరుడు మన మేకపాటి రాజన్నా.కల్లబొల్లి మాటలు అనవసర రాద్ధాంతం ఆయన నైజం కాదు.మాట చెబితే తప్పుడు మడమ తిప్పడు.నేడు సోమశిల ఎస్ఈ రమణారెడ్డి రెడ్డి ని నెల్లూరు లో ఆయన కార్యాలయం లో కలసి జలదంకి మండలం సాగునీటి కి స్పష్టమైన విధానం తో రేపటి నుండి జలాలు విడుదలకి ఒప్పించి న ప్రియతమ ఉదయగిరి నియోజకవర్గం సమన్వయ కర్త మేకపాటి రాజ గోపాల్ రెడ్డి.ఈ సందర్భంగా మేకపాటి వెంట జలదంకి మండలం పార్టీ అధ్యక్షులు పాలవల్లి మాలకొండ రెడ్డి, జలదంకి సొసైటీ అధ్యక్షులు కేతిరెడ్డి రవీంద్ర రెడ్డి, వేములపాడు సర్పంచ్ బి వి కృష్ణారెడ్డి మరియు జలదంకి మండలం కి సంబంధించిన రైతులు ఉన్నారు.

## దళిత ఆత్మీయ సభను విజయవంతం చేయండి

- బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు ఇంజేటి వెంకటేశ్వర్లు



**భీమవరం, జనవరి 3 (శ్రీచక్ర) :**

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలోఈ నెల 5వ తేదీ మధ్యాహ్నం మూడు గంటలకు విజయవాడ ఎన్టీఆర్ కాలనీ మెడికల్ కాలేజీ పక్కన వెన్ యు ఫంక్షన్ హాల్ పార్కింగ్ స్థలమునందు దళిత ఆత్మీయ సభ జరుగుతుందని పశ్చిమగోదావరి జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు ఇంజేటి వెంకటేశ్వర్లు బుధవారం తెలిపారు. ఈ దళిత ఆత్మీయ సమ్మేళన సభ సన్నాహక కార్యక్రమంలో భాగంగా బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు ఇంజేటి వెంకటేశ్వర్లు పెనుమంత్ర మండల లో పర్యటన చేసినట్లు తెలిపారు. ఈ దళిత ఆత్మీయ సమ్మేళన మహాసభలో పశ్చిమగోదావరి జిల్లాలోని ఎస్సీ మోర్చా రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు మండల స్థాయి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని చలో విజయవాడ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సభకు బిజెపి రాష్ట్ర అధ్యక్షు రాలు పురంధరేశ్వరి రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు గుడిసె దేవానంద్,,కేంద్ర సాంఘిక సంక్షేమ సహాయ శాఖ మాత్యులు నారాయణ స్వామి,, ఎస్సీ మోర్చా జాతీయ అధ్యక్షులు లాల్ సింగ్ఆర్య, జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీ శంభు నాథ్ తొండియా ముఖ్య అతిథులుగా పాల్గొంటారని వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెనుమంత్ర మండల ఎస్సీ మోర్చా అధ్యక్షులు గోపి సుందర్ రావు, జిల్లా ఉపాధ్యక్షురాలు అలుగు ప్రమీల ,జిల్లా ప్రధాన కార్యదర్శి వి ఆర్ వి ఎల్ నారాయణ ,జిల్లా కార్యదర్శి ప్రసాద్ ఏడుకొండలు ,బిజెపి మండల ప్రధాన కార్యదర్శి గోపరాజు మారుతి కృష్ణ మరియు సీనియర్ నాయకులు కొండలరావు తదితరులు పాల్గొన్నారు .

## గ్రంధికి నివాళులర్పించిన బొల్లినేని వెంకట రామారావు



**జలదంకి, జనవరి 3(శ్రీచక్ర) :**

మాజీ మున్సిపల్ చైర్మన్, కావలి మాజీ ఏఎంసీ చైర్మన్ కీ.శే. గ్రంథి యానాది శెట్టి కులమతాలకు అతీతంగా పేద ప్రజలకు అండగా నిలబడి వారి అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేసిన మరుపురాని మహోన్నత వ్యక్తి అని మాజీ శాసన సభ్యులు,ఉదయగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బొల్లినేని వెంకట రామారావు పేర్కొన్నారు. బుధవారం కావలి పట్టణంలోని బృందావనం హౌసింగ్ కాలనీలోని కళ్యాణ మండపంలో నిర్వహించిన సంతాప సభ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు.ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన అకాల మరణానికి చింతిస్తూ.వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు.ఆయన వెంట ఉదయగిరి, కావలి నియోజకవర్గ టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## మర్యాదపూర్వకంగా బొల్లినేనిని కలిసి సత్కరించిన మెట్టుకూరి రాంజీరెడ్డి



**ఉదయగిరి/కలిగిరి, జనవరి 3(శ్రీచక్ర) :**

కలిగిరి మండలంలోని తెలుగుదేశం పార్టీ క్యాంపు కార్యాలయంలో మాజీ శాసన సభ్యులు తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ బొల్లినేని వెంకట రామారావు ను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించిన కావలి మార్కెటింగ్ మాజీ చైర్మన్ మెట్టుకూరి రామిరెడ్డి వారి కుమారుడు రాంజీ రెడ్డి.ఈ సందర్భంగా ప్రస్తుతం నియోజకవర్గ జిల్లా రాజకీయాల విషయాలు గురించి చర్చకు వచ్చాయి.ఈ కార్యక్రమంలో కలిగిరి మండల పార్టీ అధ్యక్షులు బిజ్జం కృష్ణారెడ్డి, రావులకొల్లు సర్పంచ్ వెంగపు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## చీపురు పట్టిన మున్సిపల్ కమిషనర్

- పట్టణ ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు సహకరించాలి
- ప్రజారోగ్యాన్ని కాపాడాలి
- పట్టణ ప్రజలకు కమిషనర్ పిలుపు





**గూడూరు, జనవరి 3 (శ్రీచక్ర) :**

మున్సిపల్ కమిషనర్ చీపురు పట్టారు. బుధవారం వేకువజామున రైల్వే స్టేషన్ నుండి సంగం థియేటర్ సెంటర్ వరకూ కిలో మీటర్ పైగా ప్రధాన రహదారిపై చెత్తచెదారం తొలగించారు. ఆయనతోపాటు మున్సిపల్ కార్యాలయ అధికారులు, సిబ్బంది 30 మంది వరకూ శ్రమదానంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మిటికిరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పది రోజులుగా పారిశుధ్య కార్మికులు సమ్మెలో ఉన్నారన్నారు. ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు సహకరించాలని కోరారు. సమ్మెలో ఉన్న కార్మికులు స్వచ్ఛందంగా వస్తున్న ప్రయివేటు కార్మికులకు అడ్డుపడకూడదన్నారు. సమ్మెకు తాము వ్యతిరేకం కాదన్నారు. రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా గూడూరులో తనతోపాటు మున్సిపల్ అధికారులు, సిబ్బంది, సచివాలయ కార్యదర్శులు రైల్వే స్టేషన్ నుండి సంగం థియేటర్ వరకూ ఒక కిలో మీటర్ వరకూ రోడ్డుపై ఉన్న చెత్తను ఊడ్చారన్నారు. 32 మంది పర్మినెంట్ పారిశుధ్య కార్మికులు ఉన్నప్పటికీ సగానికి పైగా వయసు రీత్యా అనారోగ్యంతో సతమతమవుతున్నారని తెలిపారు. అందువలన ప్రజారోగ్యాన్ని కాపాడాలనే ఉద్దేశ్యంతో స్వయంగా చీపురు పట్టాల్సి వచ్చిందన్నారు. ప్రజలు,స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. పనిచేయాలనుకునే కార్మికులు మున్సిపల్ కార్యాలయానికి చేరుకోవాలని కోరారు. ఆయన వెంట మున్సిపల్ అధికారులు, సిబ్బంది, సచివాలయ కార్యదర్శులు, ఉన్నారు.

## మాజీ మున్సిపల్ చైర్మన్ గ్రంధి యానాది శెట్టి ఉత్తర క్రియలు

- పాల్గొన్న రాజకీయ ప్రముఖులు సంతాపం ప్రకటించిన నేతలు



**కావలి, జనవరి 3(శ్రీచక్ర) :**

కావలి మాజీ మున్సిపల్ చైర్మన్ గ్రంథి యానాది శెట్టి ఉత్తర క్రియలు సందర్భంగా పలువురు రాజకీయ ప్రముఖులు పాల్గొని ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. కావలి లోని బృందావనం కాలనీలో జరిగిన అయన సంతాప సభలో అయన చిత్ర పటానికి నివాళులు అర్పిస్తున్న మాజీ మంత్రి వర్యులు , తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ,తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ ప్రధానకార్యదర్శి చేజర్ల వెంకటేశ్వరరెడ్డి , స్థానిక తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు తదితరులు పాల్గొన్నారు .అనంతరం వారు మాట్లాడుతూ యానాది శెట్టి రాజకీయంగా కావలి పట్టణ ప్రజలకి విశేష సేవలు అందించారు అని అన్నారు. అలాంటి మంచి వ్యక్తి ఈ రోజున మన మధ్య లేకపోవడం దురదృష్టం అని తెలిపారు. పెద్దాయనకి మన స్ఫూర్తిగా నివాళి అర్పిస్తున్నా అని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రంధి యానాధ శెట్టి దశదినకర్మలో పాల్గొన్న రాజకీయ ప్రముఖులు



**ఉదయగిరి/కావలి, జనవరి 3(శ్రీచక్ర) :**

కావలి మండలంలోని ప్రధాన పట్టణ కేంద్రంలో కావలి మాజీ మున్సిపల్ చైర్మన్,కావలి పట్టణ తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు గ్రంధి యానాది శెట్టి దశదినకర్మ కార్యక్రమంలో మాజీ మంత్రి వర్యులు నారాయణ, మాజీ శాసనసభ్యులు కంభం విజయరామిరెడ్డి, కాకర్ల ట్రస్ట్ వ్యవస్థాపకులు, ఉదయగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు కాకర్ల సురేష్, పారిశ్రామికవేత్త ,తెలుగుదేశం పార్టీ నాయకులు కావ్య కృష్ణారెడ్డి తదితరులు పాల్గొని వారి చిత్ర పటమునకు పుష్పాంజలి ఘటించి, వారి అకాల మరణమునకు చింతిస్తూ వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా ప్రార్థించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సంతాప సభ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కావలి పట్టణానికి పెద్దాయన లేకపోవడం పట్టణ ప్రజలకు తీరని లోటు అని గుర్తు చేశారు. పేద బడుగు బలహీన వర్గాలకు ఆయన అండగా నిలిచేవారని అన్నారు. అలాగే తెలుగుదేశం పార్టీకి ఆయన లోటు తీర్చలేనిదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్ హరిబాబు తదితర మండల నాయకులు, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ క్రైమ్ నేరాలు ఎక్కువవుతున్న తరుణంలో అందరూ జాగ్రత్త వహించాలని డి ఎస్పీ సూర్యనారాయణ రెడ్డి తెలియజేశారు

**గూడూరు రూరల్, జనవరి 3 (శ్రీచక్ర) :**



ప్రజల్లో చైతన్యం రావాలి అంటూ సైబర్ క్రైమ్ లు ఎక్కువ అవుతున్న నేపథ్యంలోప్రజలు ఎటువంటి ఆన్లైన్ సంబంధించిన లింక్స్ గాని ఆన్లైన్ సంబంధించిన పోస్టులు లింక్స్ గాని ఓపెన్ చేయవద్దు అంటూ డి.ఎస్.పి నారాయణరెడ్డి తెలియజేశారు ప్రజలందరూ జాగ్రత్తగా ఉంటూ సోషల్ మీడియాలో అవతల వ్యక్తుల్ని కించపరిచే విధంగా ఎటువంటి పోస్టులు పెట్టవద్దంటూ గూడూరు ఎలక్ట్రానిక్ మీడియా ఆవిర్భావ దినోత్సవ సభలో పాల్గొన్న డిఎస్పి సూర్యనారాయణ రెడ్డి తెలియజేశారు ఎలక్ట్రానిక్ మీడియా ఆవిర్భావ సభ లో పాల్గొన్న ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ్ చక్రవర్తి టిడిపి మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పొనకా దేవసేనమ్మ వైసీపీ సీనియర్ నాయకులు ఎల్లసిరి గోపాల్ రెడ్డి ఎస్సీ ఎస్టీ మెంబర్ దేగ రఘు రాఘవేంద్ర వైసిపి నాయుకుడు యోగిరజు వాటంబెటి హరి ఎబివిపి నాయకుడు మనోజ్ జనసేన పార్టీ కయ్యూమ్ ఈ ఆవిర్భావ దినోత్సవ సభలో పాల్గొన్నారు.

## మాజీ ఏఎంసీ చైర్మన్ గ్రంధి యానాది శెట్టి దశదినకర్మ

**ఉదయగిరి/కావలి, జనవరి 3(శ్రీచక్ర) :**



కావలి పట్టణం కు చెందిన ప్రముఖ ఆర్య వైశ్య ప్రముఖులు,మాజీ మున్సిపల్ చైర్మన్, మాజీ ఏఎంసి చైర్మన్ గ్రంధి యానాది శెట్టి దశదిన కర్మ కార్యక్రమంలో మాజీ కేంద్ర మంత్రి పనబాక లక్ష్మి, టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ ,మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ చంచల బాబు యాదవ్ పాల్గొని ఆయన చిత్ర పటానికి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటుచేసిన సంతాప సభ కార్యక్రమంలో ఈ సందర్భంగా చంచల బాబు యాదవ్ మాట్లాడుతూ మాజీ మున్సిపల్ చైర్మన్ గ్రంధి యానాది శెట్టి రాజకీయంగా ఎంతో సుపరిచితులు అని అన్నారు. కావలి పట్టణ ప్రజలకి విశేష సేవలు అందించినటువంటి వ్యక్తి ఆయన అని తెలిపారు. అలాంటి మంచి వ్యక్తి నేడు మన మధ్య లేకపోవడం దురదృష్టం అని అన్నారు. పెద్దాయనకి మనస్ఫూర్తిగా నివాళి అర్పిస్తున్నా అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిల్లకూరు బైపాస్‌లో తృటిలో తప్పిన ప్రమాదం

**గూడూరు రూరల్, జనవరి 3 (శ్రీచక్ర) :**



ముందు వెళ్తున్న కారుని వెనుక నుంచి వస్తున్న మరో కారు రూరల్ మండల పరిధిలోని నేషనల్ హైవే పై పోటుపాలెం జంక్షన్ వద్ద తృటిలో ప్రమాదం తప్పింది ముందు వెళుతున్న కారును వెనుక వస్తున్న మరో కారు ఢీకొనడంతో ఘటన జరిగింది రెండు కార్లు నెల్లూరు వైపు వెళ్తున్నాయి ఈ ప్రమాదంలో ఎవరికి ఎటువంటి గాయాలు కాకపోవడంతో అందరూ ఊపిరి పిలుచుకున్నారు.

## చిల్లకూరు బైపాస్‌లో తృటిలో తప్పిన ప్రమాదం



**గూడూరు రూరల్, జనవరి3 (శ్రీచక్ర) :**

ముందు వెళ్తున్న కారుని వెనుక నుంచి వస్తున్న మరో కారు రూరల్ మండల పరిధిలోని నేషనల్ హైవే పై పోటుపాలెం జంక్షన్ వద్ద తృటిలో ప్రమాదం తప్పింది ముందు వెళుతున్న కారును వెనుక వస్తున్న మరో కారు ఢీకొనడంతో ఘటన జరిగింది రెండు కార్లు నెల్లూరు వైపు వెళ్తున్నాయి ఈ ప్రమాదంలో ఎవరికి ఎటువంటి గాయాలు కాకపోవడంతో అందరూ ఊపిరి పిలుచుకున్నారు.

## ఆప్ ఆధ్వర్యంలో సావిత్రి భాయి పూలే జయంతి వేడుకలు



**వరదయ్యపాలెం, జనవరి 3 (శ్రీచక్ర) :**

ఆమ్ ఆద్మీ పార్టీ ఆధ్వర్యంలో వరదయ్యపాలెంలో బుధవారం సావిత్రిభాయిపూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమ్ ఆద్మీ పార్టీ సత్యవేడు నియోజకవర్గ కన్వీనర్ మొరుంపల్లి నందిని, నియోజక వర్గ మహిళా కన్వీనర్ బొప్పన పార్వతి ఆమె చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పార్టీ జిల్లా అధ్యక్షులు నీరుగట్టు నగేష్ మాట్లాడుతూ భారతదేశపు తొలి మహిళా ఉపాధ్యాయినిగా సావిత్రి భాయి సామాజికంగా వెనుకబడిన వర్గాల ఆశాజ్యోతిగా నిలిచారని కొనియాడారు. ఆమె స్ఫూర్తితో మహిళలు ముందడుగు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వరదయ్యపాలెం మండల కన్వీనర్ సందింటి శ్రీనివాసులు రెడ్డి, బుచ్చినాయుడు కండ్రిగ మండల కన్వీనర్ వాటంబేడు బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో సంక్షేమ పథకాలు ప్రజలకు మరింతగానో ఉపయోగపడుతున్నాయి

- **మాజీ జడ్పీటిసి ఉప్పల ప్రసాద్ గౌడ్ చేతుల మీదగా పింఛన్లు పంపిణీ**



**కోట, జనవరి 3 (శ్రీచక్ర) :**

కోట మండలంలోని కొత్తపట్నం పంచాయతీ పరిధిలో బుధవారం అర్హులైన పింఛన్దారులకు ప్రస్తుత కొత్తపట్నం పంచాయితీ ఉప సర్పంచ్,మాజీ జెడ్పిటిసి ఉప్పల ప్రసాద్ గౌడ్ చేతుల మీదగా పెన్షన్ లను అందజేయడం జరిగింది. మాజీ జెడ్పిటిసి ఉప్పల ప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ పించిన్దారులు 3000 రూపాయలను తీసుకోవడంతో చాలా సంతోషంగా ఉన్నారని అన్నారు.అదేవిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన మరెన్నో సంక్షేమ పథకాలు ప్రజలకు అన్ని విధాల ఉపయోగపడే విధంగా ఉన్నాయని గుర్తు చేశారు. రానున్న ఎన్నికల్లో మరలా సీఎం జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా రాష్ట్రానికి ఎన్నుకునే విధంగా ప్రతి ఒక్కరు వైసీపీ పార్టీకి ఓటు వేయాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ అల్లాబక్షు,మండల ఉపాధ్యక్షులు ఉప్పల. శేషయ్య గౌడ్,తదితరులు ఉన్నారు.

## అమ్మవారి ఆలయానికి వీల్ చైర్ వితరణ

**తిరుచానూరు,జనవరి 3 (శ్రీచక్ర) :**

తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి భక్తురాలు మదనపల్లి సుశీల వికలాంగుల వీల్ చైర్ ఆలయ సూపర్డెంట్ శేషగిరి కి అందజేశారు. వారికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. అమ్మవారి కుంకుమ సేవలో పాల్గొని మొక్కలు చెల్లించుకున్నారు.



# తిరుపతి అభివృద్దే మా ధ్యేయం - ఎమ్మెల్యే భూమన





- **మరింత అభివృద్ధికి మా కౌన్సిల్ కృషి చేస్తుంది - మేయర్ శిరీష**

**తిరుపతి, జనవరి 3 (శ్రీచక్ర) :**

తిరుపతి అభివృద్దే ధ్యేయంగా పని చేస్తామని తిరుపతి ఎమ్మెల్యే, టీటీడి చైర్మెన్ భూమన కరుణాకర రెడ్డి స్పష్టం చేసారు. తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో నాలుగు ప్రాంతాల్లో పూర్తి చేసిన అభివృద్ధి పనులను బుధవారం ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి ముఖ్య అతిథిగా, తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూమన మాట్లాడుతూ భవిషత్తులో తిరుపతి నగరం మరింత అభివృద్ధి సాదించాలనే లక్ష్యంతో మునిసిపల్ కార్పొరేషన్ కౌన్సిల్, అధికారుల సహకారంతో ముందుకు వెలుతున్నామన్నారు. అన్ని వార్డుల్లో అవసరమైన రహదారుల నిర్మాణాలు, కాలువల మరమ్మత్తులు, భవనాల నిర్మాణాలు చేపట్టడం, మంచినీటి సౌకర్యం కల్పించడం జరుగుతున్నదని, అదేవిధంగా ప్రభుత్వం వైపు నుండి అర్హులైన ప్రజలకి అందాల్సిన పథకాల ప్రతిపలాలను అందేలా తగు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. రాష్ట్రాభివృద్దికి నిరంతరం పాటుపడుతున్న ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి అండగా నిలబడాలని ప్రజలనుద్దేశించి ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి విజ్ఞప్తి చేసారు. తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష మాట్లాడుతూ తిరుపతి అభివృద్ధికి మా కౌన్సిల్ సభ్యులు అందరూ సమిష్టిగా కృషి చేస్తున్నారని తెలిపారు. బుధవారం సంజయ్ గాంధి కాలనీ, ఎస్.కె.పాస్ట్ పుడ్ సెంటర్ నుండి మసీదు వరకు 46.50 లక్షలతో నిర్మించిన సిసి రోడ్డును, రెడ్డిగుంట, తిరుమల రెడ్డి నగర్ నందు 30 లక్షలతో నిర్మించిన సిసి రోడ్డులు, మురికి కాలువలను, తాతయ్యగుంట వెటర్నరీ ఆసుపత్రి వద్ద 78 లక్షలతో నిర్మించిన వార్డు సచివాలయ సముదాయాలను, రవీంద్రనగర్ వద్ద 70 లక్షలతో నిర్మించిన సిసి రోడ్లను, డ్రైన్లను ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమాల్లో కార్పొరేటర్లు ఆధం రాధాకృష్ణ రెడ్డి, ఆదం లీలావతి, దొడ్డారెడ్డి ప్రవల్లికా రెడ్డి, స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు ఎస్.కె.బాబు, కార్పొరేటర్లు బొకం అనీల్ కుమార్, తిరుపతి మునిరామిరెడ్డి, నరేంద్రనాథ్, దూది కుమారి, ఎస్.ఈ మోహన్, ఎంఈలు చంద్రశేఖర్, వెంకట్రామిరెడ్డి, డిఈలు విజయకుమార్ రెడ్డి, సంజీవ్ కుమార్, టౌన్ బ్యాంక్ చైర్మెన్ కేతం జయచంద్రా రెడ్డి, నాయకులు దొడ్డారెడ్డి సిద్దారెడ్డి, దేవదానం, దొడ్డారెడ్డి శంకర్ రెడ్డి, దొడ్డారెడ్డి రెడ్డి మునిశేఖర్ రెడ్డి, మార్కెట్ మునిరామి రెడ్డి, దూది శివ, శేఖర్, చోటా భాయ్, గఫూర్, రవి, చింతా భరణీ యాదవ్, రమేష్ రెడ్డి, చింతా రమేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో మీడియా ప్రతినిధుల అక్రిడేషన్ కమిటీ సమావేశం : జిల్లా కలెక్టర్



**తిరుపతి,జనవరి 3 (శ్రీచక్ర) :**

జిల్లాలో అర్హత కలిగిన మీడియా ప్రతినిధులకు అక్రిడిటేషన్ మంజూరు కొరకు మూడవ అక్రిడేషన్ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగిందని పలువురు మీడియా యాజమాన్యం విజ్ఞప్తుల మేరకు మార్పులు చేర్పులు ఆమోదం తెలపడం జరిగిందనీ, సదరు మీడియా ప్రతినిధుల లిస్ట్ ను ఆర్టీసీ వారికి బస్ పాస్ కొరకు పంపడం జరుగుతుందని కలెక్టర్ మరియు జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ చైర్మన్ కె వెంకటరమణారెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలోని జర్నలిస్ట్‌లకు అక్రిడేషన్ల మంజూరు నిమిత్తం ప్రభుత్వ ఉత్తర్వులు : 38 జనరల్ అడ్మినిస్ట్రేషన్ (ఐ అండ్ పి ఆర్ ) డిపార్ట్‌మెంట్ తేది. 30.03.2023 జారీ చేయడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవోను అనుసరించి జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ ద్వారా నిబంధనలు మేరకు అర్హతలు కలిగిన పాత్రికేయులకు అక్రిడిటేషన్లు మంజూరు, మీడియా యాజమాన్యం విజ్ఞప్తుల మేరకు మార్పులు చేర్పులు చేయడానికి కమిటీ నిర్ణయించినట్టు కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం అక్రిడేషన్ మంజూరు కాని వారికి జీవోలోని నిబంధనల మేరకు సంబంధిత డాక్యుమెంట్స్ అన్ని ఆన్లైన్ ద్వారా సమర్పించిన పిదప తదుపరి కమిటీ సమావేశంలో పరిశీలించి అక్రిడిటేషన్లు మంజూరుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లాలో జర్నలిస్ట్ బస్ పాస్ లు సత్వర మంజూరుకు ఆర్టీసీ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ సమావేశంలో కమిటీ కన్వీనర్ మరియు డిఐపిఆర్ఓ బాలకొండయ్య, కమిటీ సభ్యులు డిప్యూటీ చీఫ్ స్టాఫ్ రిపోర్టర్ సాక్షి రవి రెడ్డి, సీనియర్ స్టాఫ్ రిపోర్టర్ , ది హాన్స్ ఇండియా డా.ప్రదీప్ కుమార్, ఎడిటర్ యువ దర్శిని పత్రిక ముని కృష్ణయ్య, స్టాఫ్ రిపోర్టర్ ఎన్టీవీ కార్తీక్ , స్టాఫ్ ఫోటోగ్రాఫర్ ఆంధ్రజ్యోతి లావణ్య కుమార్, అసిస్టెంట్ కమిషనర్ లేబర్ డిపార్ట్మెంట్ కృష్ణారెడ్డి, వైయస్సార్ ఆరోగ్యశ్రీ జిల్లా మేనేజర్ శివకుమార్, రైల్వే చీఫ్ కమర్షియల్ ఆఫీసర్ శ్రీకాంత్, ఆర్టీసీ ఏటీఎం జి ఆర్ నాయుడు, హౌసింగ్ అధికారులు, డి పి ఆర్ ఓ విజయసింహారెడ్డి, డివిజనల్ పిఆర్ఓ ఈశ్వరమ్మ పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యం ఓటు హక్కు అత్యంత కీలకం..!

- **ఒక వ్యక్తికి ఒక చోట మాత్రమే ఓటు హక్కు ఉండాలి..!!**
- **ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో సజావుగా జరగాలి..!!**
- **రెండు, మూడు చోట్లు ఓటు హక్కు ఉన్న వాటిని తొలగించాలి...!!**
- **కలెక్టర్ కు టీడీపీ మహిళా పులివర్తి సుధారెడ్డి నేత వినతి**

**తిరుచానూరు, జనవరి 3 (శ్రీచక్ర) :**



ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమని చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ అధ్యక్షుడు, చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధారెడ్డి అన్నారు. బుధవారం పులివర్తి సుధారెడ్డి, నాయకులు జిల్లా కలెక్టర్ వెంకటరమణ రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా పులివర్తి సుధారెడ్డి మాట్లాడుతూ చంద్రగిరి పరిసర నియోజకవ ర్గాలైన పూతలపట్టు, తిరుపతి, శ్రీకాళహస్తి నియోజకవర్గాల ఓటర్లు చంద్రగిరి ఓటరు జాబితాలో నమోదైనట్లు ... ఆ ఆధారాలను కలెక్టర్ కు అందజేశామని చెప్పారు. ఇలా రెండు, మూడు నియోజకవర్గాల్లో ఉన్న ఓటర్లను జాబితాను నుంచి తొలగించాలని కోరారు. ఇప్పటికే పలుమార్లు ఫిర్యాదు చేశామని అయినా స్పందన లేదని కలెక్టర్ దృష్టికి తెచ్చామన్నారు.ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు సజావుగా జరిగేందుకు సహకరించాలని అభ్యర్థించారు.

## మహిళా ఉపాధ్యాయుల పాత్ర కీలకమైంది

- **ఎన్‌బికేఆర్ఐ ఎస్టీ డైరెక్టర్ వి.విజయకుమార్ రెడ్డి**



**కోట, జనవరి 3 (శ్రీచక్ర) :**

సమాజాభివృద్ధిలో మహిళా ఉపాధ్యాయులు పాత్ర చాలా కీలకమైందని ఎన్ బికేఆర్ ఐ ఎస్టీ డైరెక్టర్ డాక్టర్ వి.విజయ్ కుమార్ రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా కోట మండలంలోని విద్యానగర్ భారతీయ సంఘసంస్కర్త ఉపాధ్యాయిని రచయిత్రి అయిన సావిత్రిబాయి పూలే 192 వ జయంతిని స్థానిక ఎన్బికెఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో మెకానికల్ విభాగ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల డైరెక్టర్ వి.విజయ్ కుమార్ రెడ్డి,మెకానికల్ విభాగాధిపతి శ్రీ హెచ్ విక్రమ్ కుమార్,మెకానికల్ విభాగ ఉపాధ్యాయిని,ఇందుమతి ఈ కార్యక్రమానికి సమన్వయకర్తగా వ్యవహరించారు.ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే 1848వ సంవత్సరంలో పూణేలో మొట్టమొదటిగా బాలికల పాఠశాలను ప్రారంభించారని తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సావిత్రీ బాయ్ పూలే స్ఫూర్తితో ప్రస్తుతం భారతదేశంలో దాదాపు 50 శాతం మహిళా ఉపాధ్యాయునులు ఉన్నారని తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ ఇందుమతి మాట్లాడుతూ సమాజాభివృద్ధిలో మహిళా ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమైందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె తెలియజేస్తూ సమాజ మార్పుకు సావిత్రిబాయి పూలే చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమానికి అన్ని విభాగాల మహిళా ఉపాధ్యాయునిలు పాల్గొన్నారు.




## ఉత్తమ మహిళా ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం

**కోట,జనవరి 3 (శ్రీచక్ర) :**



కోట మండలంలోని స్థానిక ఎంపిడిఓ కాన్ఫరెన్స్ హాల్ నందు ఉత్తమ మహిళా ఉపాధ్యాయులుకు ఘనంగా సన్మానం జరిగింది.ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఎంపిడిఓ భవాని,తహసీల్దార్ పద్మావతి లు హాజరయ్యారు.ఈ సందర్భంగా మహిళా దినోత్సవం సందర్భంగా ముగ్గురు ముగ్గురు మహిళా ఉపాధ్యాయులును పూలమాలలు,శాలువాలుతో ఘనంగా సన్మానం జరిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్ పి పి దాసరి అంజమ్మ,ఎమ్ ఈ ఓ దారా. మస్తానయ్య,తదితరులు ఉన్నారు.

# అవిలాల గ్రామ సమస్యలకు పరిష్కారం చూపండి









- పేదల ఇళ్లను రెగ్యులరైజ్ చేసి పట్టాలు ఇప్పించండి...
- టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి "పులివర్తి నాని" దృష్టికి గ్రామస్తుల సమస్యలు...

**తిరుపతి రూరల్ జనవరి 3 (శ్రీచక్ర) :**

తిరుపతి రూరల్ మండలం, అవిలాల పంచాయితీలో సమస్యలు తిష్ట వేశాయని, ఏళ్ల తరబడి నివాసం ఉంటున్నా పట్టాలు మంజూరు చేయకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ అధ్యక్షుడు, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నానికి తెలిపారు. కొందరికి మఠం భూములు రెగ్యులరైజ్ చేసి పట్టాలు మంజూరు చేసి మరికొందరికి మొండి చేయి చూపారని ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం "మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని" "బాబు ఘూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీ" కార్యక్రమాలలో భాగంగా పులివర్తి నాని అవిలాల పంచాయితీలో పర్యటించారు. ఈ సందర్భంగా మండల నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఇంటింటికి తిరిగి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఇంటి పట్టాలు, డ్రైనేజీ, కాలువలు లేక పంచాయితీలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నట్లు తెలిసిందని పులివర్తి నాని అన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి సమస్యకు పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు. తెలుగుదేశం పార్టీ హయాంలో చేసిన అభివృద్ధే తప్ప వైసీపీ పాలనలో అభివృద్ధి శూన్యమని అన్నారు. కోట్లాది రూపాయలతో వీధి వీధినా సిమెంటు రోడ్లు వేసిన ఘనత తెలుగుదేశం పార్టీదేనని, గడిచిన నాలుగున్నరేళ్లలో వైసీపీ ప్రభుత్వం ఎక్కడైనా రోడ్లు నిర్మించిన సంఘటనలు ఉన్నాయా అని ఆయన ప్రశ్నించారు. వైసీపీ పాలనలో అప్పుల్లో కూరుకుపోయిన రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం తిరిగి టీడీపీతోనే సాధ్యమని, గ్రామాలు అభివృద్ధి దిశగా పయనించాలంటే చంద్రబాబును ముఖ్యమంత్రిని చేయాలని అన్నారు. పార్టీ ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను ఇంటింటికి తిరిగి వివరించి ప్రజలు టిడిపికి మద్దతుగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన,నాయకులు, కార్యకర్తలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## మాకు ఉద్యోగ భద్రత కల్పించండి : సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగస్తులు





**తిరుపతి,జనవరి 3 (శ్రీచక్ర) :**

సమగ్ర శిక్ష మరియు ఐక్య కార్యాచరణ సమితి తిరుపతి జిల్లా.

సమగ్ర శిక్ష ఉద్యోగులు 14 రోజులు సమ్మెను పూర్తిచేసుకుని 15వ రోజు స్థానిక ఆర్డిఓ కార్యాలయం నందు ఆర్డీవో గారికి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ప్రభుత్వం మేము 15వ రోజు సమ్మె చేస్తున్నామని సానుకూల స్పందన లేదని మా యొక్క న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తగు న్యాయం చేయవలసిందిగా తిరుపతి ఆర్డిఓ గారికి వివరించడం జరిగింది అదేవిధంగా మాజీ పార్లమెంట్ సభ్యులు చింతామోహన్ సమ్మె చేస్తున్న దీక్షా శిబిరానికి విచ్చేసి వారి యొక్క సంపూర్ణ మద్దతుని తెలియజేశారు ప్రభుత్వంతో మాట్లాడి మీకు తగు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు అదేవిధంగా తిరుపతి జిల్లాలోని 34 మండలాల నుంచి విచ్చేసిన ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ యుటిఎఫ్ రాష్ట్ర , జిల్లా మరియు మండలాలకు సంబంధించిన ముఖ్యమైన నాయకులు వారి యొక్క సంపూర్ణ మద్దతుని మరియు సహకారాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘం నాయకులు మరియు ఐక్య కార్యాచరణ సమితి జిల్లా గండికోట నాగ వెంకటేశ్వర్ అధ్యక్షులు సూర్య కుమారి కంచి మాధవయ్య, ఆదిమూలం ప్రదీప్ కుమార్, చరణ్, శివకుమార్, ధనపాల్, ముని కృష్ణయ్య మరియు ఇతర ఉద్యోగ సంఘ నాయకులు పాల్గొన్నారు

## పేదల పక్షాన నిలిచేది జగనన్న ఒక్కరే

- టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర రెడ్డి





**తిరుపతి, జనవరి 3 (శ్రీచక్ర) :**

పేదల పక్షాన నిలిచేది జగనన్న ఒక్కరేనని, నవరత్న పథకాల ద్వారా పేద ప్రజలకి అండగా వుంట్టున్న మన ముఖ్యమంత్రి జగనన్నకి అండగా వుందామని ప్రజలనుద్దేశించి టీటీడీ చైర్మెన్, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి అన్నారు. తిరుపతి జీవకోన అంబేద్కర్ విగ్రహం వద్ద బుధవారం సాయంత్రం జరిగిన జగనన్న పెన్షన్ వారోత్సవాల సభలో భూమన కరుణాకర రెడ్డి మాట్లాడుతూ ఈ రోజు నుంచి అందరికీ మూడువేల రూపాయల పెన్షన్ ఇస్తున్న జగనన్న వెంటే మనమంతా నడుదామన్నారు. పేదల కన్నీళ్లు తుడిచి నేనున్నానని భరోసా కల్పించిన వ్యక్తి జగనన్నే అని, సంక్షేమ పథకాల కింద మూడు లక్షల 30 వేల కోట్ల రూపాయలు నేరుగా పేదల ఖాతాల్లో వేసింది జగనన్న ప్రభుత్వమేనన్నారు. పెత్తందార్ల మీద పన్నుల కింద వేసిన డబ్బులన్నీ పేదవాళ్ల పరం చేస్తున్న వ్యక్తి జగనన్నె అని స్పష్టం చేసారు. చంద్రబాబు పాలనలో ప్రజలకు ఒరగబెట్టిందేమీ లేదని, మళ్లీ అధికారం కోసం చంద్రబాబు, పవన్ కల్యాణ్ అంతా కట్టగట్టుకుని వస్తున్నారు, తస్మాత్ జాగ్రత్త అన్నారు. వాళ్లకు ఓట్లు వేస్తే మీరు ఓడిపోయినట్టేనని ప్రజలనుద్దేశించి అన్నారు. ఎన్నికల్లో గెలవడం కోసమే చంద్రబాబు కుట్రలతో పథకాలు వేస్తాడని, ప్రజల గుండెల్లో నిలవడానికి మన జగనన్న పథకాలు ఇస్తారన్నారు. ఒక్క మీ ప్రాంతంలోనే జగనన్న ఆరున్నర వేలమందికి జగనన్న ఇళ్ల పట్టాలు ఇచ్చాడని, ఆరు పట్టాలు కూడా చంద్రబాబు ఇవ్వలేదన్నారు. తిరుపతి పట్టణానికి 1,700 కోట్ల రూపాయలు ఖర్చు జగనన్న ఖర్చు చేసాడని, తన పరిపాలనలో రాష్ట్రమంతా 170 కోట్లు కూడా చంద్రబాబు ఖర్చు చేయలేదన్నారు. జగనన్న చొరవ వల్లే ఓ వైపు సంక్షేమం, మరో వైపు తిరుపతి అభివృద్ధి సాధ్యం అవుతున్నదని, తిరుపతిలో ఎటు చూసినా దర్శనమిస్తున్న బంగారు మార్గాలు, 22 మాస్టర్ ప్లాన్ రోడ్లను వేసి నూతన తిరుపతిని తయారు చేసుకున్నామని, ఇంకా మరిన్ని రోడ్లు, ఫ్రీ లెఫ్ట్ లు వస్తాయని భూమన తెలిపారు. రాష్ట్రానికీ, దేశానికే తిరుపతి ఓ ఆదర్శ నగరంగా రూపొందిందన్నారు. టీటీడీలో ఏడున్నర వేల మంది ఉద్యోగస్తులకి ఇళ్ల పట్టాలు ఇప్పించడం జరిగిందని, పారిశుధ్య కార్మికులకు జీతం 6 వేల రూపాయలు పెంచామని, కాంట్రాక్టు ఉద్యోగులకు ప్రతి సంవత్సరం మూడు శాతం చొప్పున జీతాలు పెంచడం జరిగిందని, లడ్డూ తయారు చేస్తున్న 600 మంది వైష్ణవ బ్రాహ్మణులకు ఒక్కొక్కరికి పది వేల రూపాయల జీతం పెంచామని, 70 ఏళ్ల కాలంగా ఇబ్బంది నిషేదానికి గురైన స్థలాలపై నిషేధాన్ని ఎత్తేసిన ఘనత జగనన్నదేనని, కుల, మత, పార్టీలకు అతీతంగా అందరికీ మంచి చేస్తున్న జగనన్నకు మద్దత్తుగా నిలవాలని భూమన కరుణాకర రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ మేయర్ డాక్టర్ శిరీష, స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు ఎస్.కె.బాబు, కార్పొరేటర్లు అన్నా సంధ్యా యాదవ్, కోటేశ్వరమ్మ, ఆధం రాధాకృష్ణ రెడ్డి, బోకం అనీల్ కుమార్, శేఖర్ రెడ్డి, తిరుపతి మునిరామిరెడ్డి, దూది కుమారి, డిప్యూటీ కమిషనర్ చంద్రమౌళీశ్వర్ రెడ్డి, తలారీ రాజేంధ్ర, సురేంధ్రనాథ్ రెడ్డి, మార్కెట్ మునిరామిరెడ్డి, దేవదానం, బాలిశెట్టి కిశోర్, గోపాల్ రెడ్డి, రఫి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రింట్ మీడియా వెల్ఫేర్ అసోసియేషన్ సంక్షేమ నిధి కి రూ.50 వేలు అందజేసిన మాజీ ఎమ్మెల్యే సునీల్ కుమార్

**గూడూరు రూరల్, జనవరి 3 (శ్రీచక్ర) :**



జర్నలిస్ట్‌ల సంక్షేమానికి ఎల్లవేళలా సహకరిస్తా డాక్టర్ పాశం సునీల్ కుమార్ గూడూరు జర్నలిస్ట్‌ల సంక్షేమానికి ఎల్లవేళలా తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని గూడూరు మాజీ ఎమ్మెల్యే, గూడూరు నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ పాశం సునీల్ కుమార్ అన్నారు.గూడూరు ప్రింట్ మీడియా వెల్ఫేర్ అసోసియేషన్ సంక్షేమ నిధి కి సునీల్ కుమార్ తన స్వంత నిధుల నుంచి 50 వేల రూపాయలను అసోసియేషన్ ప్రతినిధులకు అందజేశారు. ఈ సందర్భంగా సునీల్ కుమార్ మాట్లాడుతూ తన రాజకీయ అనుభవం లో అనేక మంది జర్నలిస్ట్ లు జీతభత్యాలు లేకపోయినా గౌరవం కోసం వృత్తి ని నమ్ముకుని వ్యక్తిగతంగా పడుతున్న ఆర్థిక ఇబ్బందులను గుర్తించానన్నారు. సందర్భం వచ్చినపుడు పలువురికి తన వంతుగా సహకారం అందిస్తున్నానన్నారు. గూడూరు లో ప్రింట్ మీడియా అసోసియేషన్ ఆవిర్భవించి ఒక విశ్వసనీయత కలిగిన బృందం తో కార్యవర్గం ఏర్పడడం శుభపరిణామం అన్నారు.గూడూరు జర్నలిస్ట్ ల సంక్షేమానికి తన ద్వారా 50 వేల రూపాయలు అందజేయడం సంతోషం గా ఉందన్నారు గూడూరు ప్రజల ఆశీర్వాదం తో మరోసారి ఎమ్మెల్యే గా గెలుపొందితే జర్నలిస్ట్ లకు చట్ట బద్ధంగా ఇంటి నీవేశ స్థలాలు కేటాయింపు, గృహ నిర్మాణాలకు సంపూర్ణ సహకారం అందిస్తానని సునీల్ హామీ ఇచ్చారు.గూడూరు ప్రింట్ మీడియా వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే సునీల్ కుమార్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రింట్ మీడియా వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి లు షేక్ జమాలుల్లా, ఉడతా శరత్ యాదవ్,ఉపాధ్యక్షులు పర్చూరు బాలకృష్ణ, సహాయ కార్యదర్శి యళ్లంరాజు తులసి రాజు, ప్రసాద్,కోశాధికారి శశిధర్, తిరుమలశెట్టి భవానీ ప్రసాద్ ,సభ్యులు మంగళ పూరు శ్రీనివాసులు, డబ్బు కృపానిధి,చిట్టెటి వెంకట నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో డ్రైవర్ మృతి



**వెంకటగిరి, జనవరి 3 (శ్రీచక్ర) :**

వెంకటగిరి– రాపూరు రోడ్ పంబలేరు వాగు వద్ద ఆగి ఉన్న లారీని వెనుక నుండి మైదుకూరుకు, చెందిన లారీ డికొనడంతో లారీ డ్రైవర్ క్యాబిన్‌లో ఇరుక్కుపోయి అక్కడికక్కడే మృతి చెందాడు.. పోలీసులకు 108 కి సమాచారం ఇవ్వడంతో వెంటనే వెంకటగిరి ఎస్సై నరసింహారావు తన సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని. జెసిబి సహాయంతో.. లారీని పక్కకు తీయించి ప్రైవేట్ అంబులెన్స్ ని పిలిపించి మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చరవాణి నెంబర్ల ఆధారంగా సమాచారం సేకరించి లారీ యజమాని కి సమాచారం అందించారు.

## ఫిబ్రవరి 2న ఎలక్షన్ కోడ్

- మార్చి 6న ఎన్నికలు
- 3 కోట్ల 69 లక్షల మంది ఓటర్లు

**బాలాయపల్లి, జనవరి 3 (శ్రీచక్ర) :**



ఆంధ్రప్రదేశ్ ఎలక్షన్ కోసం కేంద్ర ఎన్నికల సంఘం ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలుస్తుంది. 2024 ఫిబ్రవరి 2న ఎన్నికల కోడ్ ప్రకటించే అవకాశం ఉంది. మార్చి 6న ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపధ్యంలో రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రచార వేగాన్ని పెంచారు. ఏపీలో విమర్శలు ప్రతి విమ ర్శలు మధ్య ఎన్నికల సంఘం నూతన ఓటర్ల లిస్టు తయారుచేసింది. తన కార్యక్రమాలు ముమ్మరం చేసింది.

**ఈ.వీ.ఎంల మీద అవగాహన..**

ఎన్నికల సంఘం ఓ వైపు ఈవీఎం ల మీద అవ గాహన కల్పిస్తూ, మరో వైపు ఓట్ల లెక్కింపు ప్రక్రియ మొదలెట్టింది.ఇక తాజాగా ఏపీలో వున్న ఓటర్ల సంఖ్యని ఎన్నికల సంఘం రిలీజ్ చేసింది. ఇక ఎన్నికల సంఘం లెక్కల ప్రకారం ఆంధ్ర ప్రదేశ్ లో సుమారు 3 కోట్ల 69 లక్షల 33 వేల 91 మంది ఓటర్లు వున్నట్లు తెలుస్తుంది.ఇక ఇందులో పురు షుల ఓటర్లు 1,83,24,588 మంది వుండగా, మహిళలు 1,86,04,742 మంది వున్నారని తెలుస్తుంది, ఇక థర్డ్ జెండర్ ఓటర్స్ 3,761 మంది వున్నారని ఎన్నికల సంఘం లెక్కల్లో పేర్కొంది.ఇక రాష్ట్రంలో అత్యధికంగా వెంకటగిరి నియోజ కవర్గంలో ఓటర్లు వుండగా, అత్యల్పంగా నర్సాపు రం నియోజకవర్గంలో వున్నారని ఎన్నికల సంఘం నిర్ధారించింది.

## నూతన పింఛన్లు పంపిణీ

**బాలాయపల్లి, జనవరి 3 (శ్రీచక్ర) :**

తిరుపతి జిల్లా బాలాయపల్లి మండలం కయ్యూరు సచివాలయం పరిధిలోని సుబ్రహ్మణ్యం గ్రామంలో వెంకటగిరి నియోజకవర్గం సమన్వ యకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి సూచనల మేరకు వైఎస్ఆర్సిపి నాయకులు సర్వేపల్లి సురే ష్ చేతుల మీదుగా నూతన పింఛన్లను బుధవా రం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ జగనన్న ఉండగా పింఛన్ల కోసం ఎవరి దగ్గరికీ వెళ్లి చేతులు కట్టుకోవాల్సిన అవ సరం లేదన్నారు.రోజుల తరబడి ఆఫీసుల చుట్టూ తిరగాల్సిన పనిలేదన్నారు.మీ ఇళ్ల దగ్గరకే వచ్చి పింఛను ఇవ్వడం ప్రజాస్వామ్య చరిత్రలో ఎక్క డా లేదన్నారు.వచ్చే ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైస్సార్సీపీ నాయకులు దుత్తలూరు లోక్ నాయుడు,తదితరులు పాల్గొన్నారు.







## దేవర కోసం ఓ ప్రపంచాన్ని సృష్టిస్తున్న కొరటాల

**దేవర కోసం ఆ ప్రపంచాన్ని సృష్టిస్తున్న కొరటాల శివ**

దేవరతో పదేళ్లు వెనక్కి వెళ్తున్నారు కొరటాల శివ. అప్పట్లో మిర్చి కు ఎంత కష్టపడ్డారో తెలియదు కానీ.. దానికి రెండింతలు దేవరపై ఫోకస్ చేస్తున్నారు ఈ దర్శకుడు. ఒక్క ఫ్లాప్‌తోనే కొరటాలలో ఈ రేంజ్ కసి ఎందుకు పెరిగింది..? ఆచార్య ఫలితం ఈయన్ని అంతగా డిస్టర్బ్ చేసిందా లేదంటే ఇంకా ఏదైనా కారణాలున్నాయా..? అసలు దేవర ఎలా వస్తుంది..? ఇవన్నీ ఎక్స్‌క్లూజివ్ స్టోరీలో చూసేద్దామా.. ఈ పాటలాగే దేవర కూడా అదిరిపోవాలని అహర్నిషలు కష్టపడుతున్నారు కొరటాల శివ.దేవరతో పదేళ్లు వెనక్కి వెళ్తున్నారు కొరటాల శివ. అప్పట్లో మిర్చి కు ఎంత కష్టపడ్డారో తెలియదు కానీ.. దానికి రెండింతలు దేవరపై ఫోకస్ చేస్తున్నారు ఈ దర్శకుడు. ఈ పాటలాగే దేవర కూడా అదిరిపోవాలని అహర్నిషలు కష్టపడుతున్నారు కొరటాల శివ. ఒక్క ముక్కలో చెప్పాలంటే.. తన తొలి మిర్చి కోసం ఎంత కష్టపడ్డారో తెలియదు కానీ దానికంటే రెండింతలు ఎక్కువగా దీనికోసం ప్రాణం పెడుతున్నారీయన. ఆచార్య ఫలితం ఈయన్ని అంతగా డిస్టర్బ్ చేసింది.. అలాంటి డిజాస్టర్ తర్వాత తనను నమ్మిన తారక్‌కు బ్లాక్‌బస్టర్ ఇవ్వాలని ఏడాదిన్నరగా చెమటోడుస్తున్నారు కొరటాల. కేవలం స్క్రిప్ట్ కోసమే ఆర్నెళ్లు వర్క్ చేసిన కొరటాల.. ప్రీ ప్రొడక్షన్ కోసం మరో ఆర్నెళ్లు తీసుకున్నారు. అన్నీ కుదిరాకే దేవర సెట్స్‌పైకి వచ్చింది. హై ఓల్టేజ్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా వస్తున్న దేవర కోసం హాలీవుడ్ టెక్నీషియన్స్ పని చేస్తున్నారు. ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన కెమెరా అయిన అలెక్స్ , అర్రీ సిగ్నేచర్ ప్రైమ్ లెన్స్ వాడుతున్నారు కొరటాల. ఈ యాక్షన్ సీక్వెన్స్‌లు ఇండియన్ స్క్రీన్‌పై నెవర్ బిఫోర్ అన్నట్లు చిత్రీకరిస్తున్నారు. సముద్రం నేపథ్యంలో తెరకెక్కుతున్న కావడంతో విజువల్ ఎఫెక్ట్స్ భారీగానే ఉండబోతున్నాయి. పైగా ఇది రెండు భాగాలుగా రాబోతుంది. క్లైమాక్స్‌లో పార్ట్ 2కి సంబంధించిన లీడ్ ఇవ్వనున్నారు కొరటాల. జాన్వీ ఈ తోనే పరిచయం అవుతున్నారు. దేవరతో హిట్ కొట్టి.. ఆచార్య గాయానికి మందేయాలని చూస్తున్నారు కొరటాల. అందుకే అన్నీ దగ్గరుండి చూసుకుంటున్నారు. తాజాగా విడుదలైన ఫస్ట్ లుక్ ఆకట్టుకుంటుంది. చుట్టూ సముద్రం, మధ్యలో పడవ, సముద్రాన్ని ఏలడానికి వచ్చే దేవరలా రాజసంగా నిలబడిన జూనియర్ ఎన్టీఆర్ అన్నీ అదిరిపోయాయి. జనవరి 8న ఈ చిత్ర టీజర్ విడుదల కానుంది. సైఫ్ అలీ ఖాన్ ఇందులో విలన్‌గా నటిస్తున్నారు. అనిరుధ్ సంగీతం దేవరకు ప్రధానాకర్షణ. ఎప్రిల్ 5న దేవర మొదటి భాగం విడుదల కానుంది.

## జనవరి 5న అయలాన్ ట్రైలర్

సంక్రాంతి సీజన్ ని టార్గెట్ చేస్తూ ఇప్పటికే తెలుగులో చాలా మంది స్టార్ హీరోలు తమ సినిమాలని రిలీజ్ రేస్ లో నిలబెట్టారు. వీటికే థియేటర్స్ దొరుకుతాయో లేదో అనుకుంటూ ఉంటే తమిళ డబ్బింగ్ సినిమాలు కూడా విడుదల కానున్నాయి. ఇందులో హీరో శివ కార్తికేయన్ నటించిన 'అయలాన్' కూడా ఉంది. దీపావళి పండగ గిఫ్ట్ గా నవంబర్ 10న రిలీజ్ కావాల్సిన అయలాన్ సినిమా 2024 సంక్రాంతికి వాయిదా పడింది. విజువల్ ఎఫెక్ట్స్ డిలే అవుతుండడంతో మేకర్స్ వాయిదా నిర్ణయాన్ని తీసుకున్నారు. సంక్రాంతి బర్త్ కన్ఫర్మ్ చేసుకున్న అయలాన్ సినిమా ప్రమోషన్స్ ని స్టార్ట్ చేసి ఇప్పటికే టీజర్, సాంగ్స్ ని రిలీజ్ చేసారు. హై టెక్నీకల్ వాల్యూస్ తో కోలీవుడ్ లో గేమ్ ఛేంజర్ గా అయలాన్ రూపొందుతుంది అనే విషయాన్ని ఆడియన్స్ లోకి ఎక్కువగా తీసుకోని వెళ్తున్నారు మేకర్స్. రిలీజ్ డేట్ దగ్గర పడుతూ ఉండడంతో అయలాన్ ట్రైలర్ ని రిలీజ్ డేట్ ని అనౌన్స్ చేసారు మేకర్స్. ఈ ట్రైలర్ ని జనవరి 5న రిలీజ్ చేస్తున్నట్టుగా చిత్ర యూనిట్ అనౌన్స్ చేశారు. ట్రైలర్ కోసం చాలా రోజులుగా వెయిట్ చేస్తున్న శివ కార్తికేయన్ ఫ్యాన్స్ ఇప్పటినుంచే సోషల్ మీడియాలో అయలాన్ ట్యాగ్ ని ట్రెండ్ చేసే పనిలో ఉన్నారు. సైన్స్ ఫిక్షన్ డ్రామాగా రూపొందిన ఈ మూవీని రవికుమార్ డైరెక్ట్ చేశాడు. రెహమాన్ మ్యూజిక్, భారి విజువల్ ఎఫెక్ట్స్ ఈ రెండు ఎలిమెంట్స్ అయలాన్ సినిమాని అవుట్ స్టాండింగ్ ప్రాజెక్ట్ గా నిలబెడతాయని కోలీవుడ్ వర్గాలు మాట్లాడుకుంటున్నాయి. శివ కార్తికేయన్ మార్కెట్ కన్నా ఎక్కువ బడ్జెట్ తో అయలాన్ సినిమాని నిర్మిస్తున్నారు, దీంతో అగ్రెసివ్ గా ప్రమోషన్స్ చేయాల్సి వస్తుంది. మరి శివ కార్తికేయన్ ఎంతవరకు ఈ మూవీని ఆడియన్స్ లోకి తీసుకోని వెళ్తాడు? పాన్ ఇండియా మార్కెట్ ని టార్గెట్ చేస్తాడా లేక సౌత్ కి మాత్రమే పరిమితం అవుతాడా అనేది చూడాలి.




## ఓటీటీ లోకి వచ్చేస్తున్న యానిమల్ మూవీ..?

బాలీవుడ్ స్టార్ హీరో రణ్ బీర్ కపూర్, అర్జున్ రెడ్డి ఫేమ్ సందీప్ రెడ్డి వంగ కాంబో లో వచ్చిన యానిమల్ మూవీ గత ఏడాది డిసెంబర్ 1 న విడుదల అయి బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ గా నిలిచింది. సందీప్ అర్జున్ రెడ్డి సినిమా తో ఓవర్ నైట్ స్టార్ డైరెక్టర్ గా మారిపోయాడు.ఆతర్వాత ఇదే సినిమాను బాలీవుడ్ లో తెరకెక్కించి మరో సారి బ్లాక్ బస్టర్ హిట్ ను అందుకున్నాడు. ఇక ఇప్పుడు యానిమల్ సినిమా తో సంచలన హిట్ ను అందుకున్నాడు.బాలీవుడ్ హీరో రణబీర్ కపూర్, రష్మిక మందన్న కలిసి నటించిన ఈ సినిమాకు తెలుగు, హిందీలో మంచి రెస్పాన్స్ వచ్చింది.ఇక ఈ ఇప్పుడు ఓటీటీ లోకి ఎప్పుడు వస్తుందా అనే విషయం పై ఆసక్తి నెలకొంది. యానిమల్ మూవీ ఇప్పటికి కూడా కొన్ని చోట్ల స్క్రీనింగ్ అవుతుంది. అయితే ఈ ఓటీటీ రిలీజ్ పై ఇప్పటికే చాలా రూమర్స్ వచ్చాయి. జనవరి 26న స్ట్రీమింగ్ అవుతుందంటూ ఆ మధ్య ప్రచారం జరిగింది . అయితే ఈ ఇప్పుడు అనుకున్న దాని కంటే ముందుగానే ఓటీటీ లోకి వస్తుందని తెలుస్తోంది.యానిమల్ ఓటీటీ రైట్స్ భారీ ధరకు అమ్ముడయ్యాయి. ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్ సంస్థ భారీ రేటుకు దక్కించుకుంది. ఇక యానిమల్ సినిమా ను జనవరి 15న సంక్రాంతి సందర్భంగా ఓటీటీ లో స్ట్రీమింగ్ చేయనున్నారని సమాచారం.త్వరలోనే దీని పై అధికారిక ప్రకటన కూడా రానున్నట్లు తెలుస్తుంది.. యానిమల్ సినిమా లో బాబీ డియోల్ విలన్ గా నటించాడు. అలాగే అనిల్ కపూర్ కీలక పాత్రలో నటించి మెప్పించారు. ఈ సినిమాలో మరో హీరోయిన్ గా నటించిన తృప్తి డిమ్రి బాగా పాపులర్ అయింది.ఈ సినిమా ప్రపంచవ్యాప్తం గా భారీ కలెక్షన్స్ వసూల్ చేసింది. మరి ఓటీటీ లో ఎలాంటి రికార్డ్ క్రియేట్ చేస్తుందో చూడాలి.

## 2024లోనూ నాని పర్ఫెక్ట్ ప్లానింగ్



2024లోనూ పర్ఫెక్ట్ ప్లానింగ్ తో నానిఎవరెలా ఉన్నా నా పని నేను చేసుకుంటా అనే హీరో నాని. హిట్టు ఫ్లాపులతో ఈయనకు పనిలేదు.. వరస లు చేసామా లేదా అనేది మాత్రమే చూస్తుంటారు న్యాచురల్ స్టార్. దానికితోడు 2023 మాంచి బూస్టప్ ఇవ్వడంతో 2024ను మరింత గ్రాండ్‌గా ప్లాన్ చేస్తున్నారీయన. మరింతకీ న్యూ ఇయర్‌లో నాని ప్లానింగ్ ఏంటి..? ఈ ఏడాది ఎన్ని లతో రాబోతున్నారు..? 2017 తర్వాత నానికి అంత బాగా కలిసొచ్చింది గతేడాదే. 2023 మొదట్లో దసరా.. చివర్లో హాయ్ నాన్నతో మాస్ క్లాస్ విజయాలు అందుకున్నారు నాని. ఎవరెలా ఉన్నా నా పని నేను చేసుకుంటా అనే హీరో నాని. హిట్టు ఫ్లాపులతో ఈయనకు పనిలేదు.. వరస లు చేసామా లేదా అనేది మాత్రమే చూస్తుంటారు న్యాచురల్ స్టార్. దానికితోడు 2023 మాంచి బూస్టప్ ఇవ్వడంతో 2024ను మరింత గ్రాండ్‌గా ప్లాన్ చేస్తున్నారీయన. 2017 తర్వాత నానికి అంత బాగా కలిసొచ్చింది గతేడాదే. 2023 మొదట్లో దసరా.. చివర్లో హాయ్ నాన్నతో మాస్ క్లాస్ విజయాలు అందుకున్నారు నాని. ఈ రెండు లు కలిపి దాదాపు 170 కోట్లకు పైగా గ్రాస్ వసూలు చేసాయి. దసరాకు 65 కోట్ల షేర్ వస్తే.. హాయ్ నాన్న దాదాపు 40 కోట్ల వరకు వసూలు చేసింది. ఇదే దూకుడు 2024లోనూ కొనసాగించాలని చూస్తున్నారు నాని. నాని ప్రస్తుతం వివేక్ ఆత్రేయ తెరకెక్కిస్తున్న సరిపోదా శనివారం తో బిజీగా ఉన్నారు. ఈ చిత్ర షూటింగ్‌ను మార్చ్‌లోపు పూర్తి చేసి సమ్మర్ రిలీజ్‌కు ప్లాన్ చేస్తున్నారు. అంటే సుందరానికి ఫ్లాప్ అయినా వివేక్‌పై నమ్మకంతో మరో ఛాన్స్ ఇచ్చారు నాని. సరిపోదా శనివారం పూర్తిగా మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా వస్తుంది. ఇందులో గ్యాంగ్ లీడర్ ఫేమ్ ప్రియాంక మోహన్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. సరిపోదా శనివారం పూర్తి కాగానే హిట్ 3ని లైన్‌లోకి తీసుకురానున్నారు నాని. దీనికి ఆయనే నిర్మాత. 2024లోనే హిట్ 3 ఉంటుందని దర్శకుడు శైలేష్ కొలను కూడా కన్ఫర్మ్ చేసారు. అన్నీ కుదిరితే హిట్ 3తో పాటు మరో ను 2024లో విడుదల చేయాలనేది నాని ప్లాన్. 2017లో ఇలాగే 3 లతో వచ్చి హిట్స్ కొట్టారు న్యాచురల్ స్టార్. మరి మరోసారి ఇదే మ్యాజిక్ రిపీట్ చేస్తారా లేదా అనేది చూడాలిక.

Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**